


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 414 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 8 మే 2025 | వెల : 4/-


OPERATION SINDOOR

# ఆపరేషన్ సిందూర్

- 25 నిమిషాల్లోనే ఉగ్రమూకల ఖేల్ ఖతం
- 25 నిమిషాల్లోనే 9 పాక్ ఉగ్ర స్థావరాల విధ్వంసం
- భారత ఆర్మీ ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- 24 మిస్సైల్స్, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులతో తడాఖా



## భారత్ మెరుపుదాడిలో 70 మంది ఉగ్రవాదుల హతం..?

పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్?- 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా, పరస్పర సమన్వయంతో నిర్వహించాయి.



### మసూద్ అజర్ ఫ్యామిలీ ఖతం

2

### ఎవరీ కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

2



# ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావులేదు



- పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలి
- ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలి
- మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి
- ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు

హైదరాబాద్

దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టం చేశారు. అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బుధవారం ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,

- మిగతా3లో



### అక్కడ జరిగిందేమిటి? మీరు చేస్తున్నదేమిటి?

- ఆపరేషన్ సిందూర్‌పై తప్పుడు కథనాలు రాస్తారా?
- చైనా మీడియాపై భారత్ ఆగ్రహం
- మీరు వార్తలు ప్రచురించేటప్పుడు వాస్తవాలు పరిశీలించుకోండి
- ఒకసారి క్రాస్ చెక్ చేసుకోండి
- పాత ఫోటోలతో మభ్యపెట్టి వార్తలను ప్రచురిస్తారా?
- చైనాలోని భారత్ ఎంబాసీ ధ్వజం

## 54 ఏళ్ల తర్వాత సిటీలో మాక్ డ్రిల్

పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంచడానికి హైదరాబాద్ నగరంలో మాక్ డ్రిల్

# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

- 26 మంది మావోయిస్టులు మృతి
- అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి
- రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం

చర్ల

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ మేరకు అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు

- మిగతా3లో






### అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం

- ఉగ్రదాడిలో టూరిస్టులను అత్యంత కిరాతకంగా చంపిన వారికి గట్టి సమాధానమిచ్చాం
- సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత జాగరూకతతో ఈ దాడులు నిర్వహించాం
- మన సైనికులు అద్భుత పరాక్రమం ప్రదర్శించారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ప్రజాధనం వృథా కానివ్వం

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తొలి విడతలో 45 టీఎంసీలు, సమ్మక్క - సారక్క ప్రాజెక్టుకు 44 టీఎంసీలు కేటాయించాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి
- ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో మేడిగడ్డ నిర్మాణం, డిజైన్‌లో లోపాలు ఉన్నాయి
- ఒక ప్రాంతంలో నిర్మిస్తామని డీపీఆర్‌లో చెప్పి.. మరోచోట నిర్మించారు.
- కేంద్ర జల సంఘం ఛైర్మన్ తో ఉత్తమ్ భేట



ఇంటర్నెట్‌డెస్క్

కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఇవాళ భేటీ అయ్యారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై "జాతీయ డామ్ సంరక్షణ సంస్థ" (ఎన్.డి.ఎస్.ఏ) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇంకా.. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల గురించి చూస్తే.. సమ్మక్క, సారక్క,

- మిగతా3లో

## సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు

- సైనిక బలగాలకు తాము అండగా ఉంటా
- ఈ మేరకు సీడబ్ల్యూసీలో నిర్ణయం
- భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నాం
- దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నాం



# ఆపరేషన్ సిందూర్



పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్?– 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా, పరస్పర సమన్వయంతో నిర్వహించాయి.

**నిఘా డ్రోన్‌ల పర్యవేక్షణలో దాడి**

ఉగ్ర స్థావరాలపై ఎటాక్ కోసం భూమి నుంచి, గాలి నుంచి ప్రయోగించే క్షిపణులతో పాటు లేజర్ నిర్దేశిత క్షిపణులు, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులను భారత్ ఉపయోగించింది. నిఘా డ్రోన్‌ల రియల్ టైమ్ పర్యవేక్షణలో అతి తక్కువ ప్రాణనష్టంతో ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో పదుల సంఖ్యలో పాక్ ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణాల వివరాలను తగ్గించి చూపేందుకు పాకిస్తాన్ యత్నిస్తున్నట్లు సమాచారం.

**దాడికి ముందు పెద్ద కసరత్తు!**

ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి ముందు భారత త్రివిధ దళాలు పెద్ద కసరత్తే చేశాయి. తొలుత పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లోని ప్రధాన ఉగ్రవాద స్థావరాల లొకేషన్లను అత్యంత కచ్చితత్వంతో గుర్తించాయి. ఇందుకోసం భారత నిఘా వర్గాలు అందించిన సమాచారాన్ని వాడుకున్నాయి. పాక్, పీఓకేలోని ముజఫరాబాద్, కోట్లి, బహవల్‌పూర్, రావల్ కోట్, చాక్‌స్వరి, భీంబేర్, నీలం వ్యాలీ, జీలం, చాక్వల్‌లలో ఉన్న నిర్దిష్ట ఉగ్రవాద స్థావరాలను టార్గెట్‌లుగా భారత్ ఎంచుకుంది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు లష్కరే తైబా, జైషే మహ్మద్ గతంలో భారత్‌లో ఎన్నో ఉగ్రదాడులకు పాల్పడ్డాయి. ఈ రెండు ఉగ్ర సంస్థలకు నిలయాలుగా, స్థావరాలుగా మారిన 9 నిర్దిష్ట ప్రాంతాలనే తమ లక్ష్యంగా భారత త్రివిధ దళాలు ఎంచుకున్నాయి. వీటిలో నాలుగు ఉగ్ర స్థావరాలు పాకిస్తాన్‌లో ఉండగా, మిగతా ఐదు ఉగ్ర స్థావరాలు పీఓకేలో ఉన్నాయి.

**బహవల్‌పూర్, ముజఫరాబాద్, భీంబేర్‌లో!**


బహవల్‌పూర్ అనేది జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు అడ్డాగా మారింది. ఉగ్రవాదులను జమ్మూకశ్మీరులోకి చొరబాటుకు పంపేందుకు ముజఫరాబాద్, భీంబేర్‌లను పాక్ ఉగ్రవాద సంస్థలు ఎంట్రీ పాయింట్లుగా వాడుకుంటున్నాయి. దీనిపై భారత భద్రతా సంస్థలకు పక్కా సమాచారం అందింది. అందుకే వాటిని ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా టార్గెట్ చేశారు. మొత్తం మీద 9 ఉగ్రవాద స్థావరాల్లోని డ్రోన్లతో భారత్‌పై నిఘా పెట్టే కమాండ్ కంట్రోల్ సెంటర్లు, ట్రైనింగ్ క్యాంపులు, ఆయుధ డిపోలు, ఇతరత్రా మౌలిక సదుపాయాలను భారత సేనలు విజయవంతంగా ధ్వంసం చేశాయి. ఇవన్నీ రాత్రికి రాత్రి పాక్ ఆక్రమిత కశ్మీరులో ఏర్పాటు కాలేదు. గత 30 ఏళ్లుగా పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి అందుతున్న ఆర్థికసాయంతోనే ఉగ్రవాదులు ఈ మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేసుకున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.

## అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ తో పహల్గాం ఉగ్రదాడిలో టూరిస్టులను అత్యంత కిరాతకంగా చంపిన వారికి గట్టి సమాధానమిచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మన అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టామని, సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత జాగరూకతతో ఈ దాడులు నిర్వహించామని చెప్పారు. మన సైనికులు అద్భుత పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. 6 రాష్ట్రలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చేపట్టిన 50 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని సాయుధ బలగాలు విజయవంతంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని అభినందించారు. పహల్గాంలో ఉగ్రవాదులు 25 మంది టూరిస్టులు, ఒక కశ్మీర్ పోనీ రైడ్ ఆపరేటర్‌ను అత్యంత పాశవికంగా హత్య చేశారని, ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులపై దాడి చేసే హక్కును భారత్ సమర్ధవంతంగా ఉపయోగించుకుందని రాజ్‌నాథ్ చెప్పారు. భారత సాయుధ బలగాలు చరిత్రను తిరగరాశాయని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. రామాయణంలో రావణాసురుడు సీతమ్మ వారిని నిర్బంధించిన అశోకవనాన్ని హనుమంతుడు నాశనం చేశాడని, అదే స్ఫూర్తితో భారత్ ప్రతిదాడి జరిపిందని ఉదహరించారు. "మన అమాయక పౌరులను ఎవరైతే చంపారో వారిని మాత్రమే మనం చంపాం" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మన బలగాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ధ్వంసం చేశాయి. గట్టి బదులిచ్చాయి. కచ్చితమైన ప్రణాళికతో ఇదంతా చేశాం. ఉగ్రవాదుల నైతికస్థైరాన్ని దెబ్బతీశాం. ఈ దాడులను ఉగ్రవాద శిబిరాలు, మౌలిక వసులకే పరిమితం చేశాం. మన సాయుధ బలగాల ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు.

# ఎవరీ కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్




**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం వంతంగా ముగిబీసింది. పాకిస్తాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మంగళవారం అర్ధ రాత్రి భారత భద్రతా దళాలు ఆర్మీ,నేవీలు సంయుక్తంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా లక్షిత దాడుల్ని అరగంటలోపు నేలమట్టం చేసింది. 9స్థావరాల్లో ఉన్న 80 మందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేశాయి. అనంతరం ఆపరేషన్ సిందూర్‌పై మీడియా సమావేశం జరిగింది. ఈ ఆపరేషన్‌కు సారధ్యం వహించిన భారత సశస్త్ర దళాల్లో ఇద్దరు సీనియర్ మహిళా అధికారులు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కర్నల్ సోఫియా ఖురేషీ,విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రిలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించిన సశస్త్ర దళాలకు నాయకత్వం వహించిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కర్నల్ సోఫియా ఖురేషీలు ఉగ్రమూకల్ని ఎలా మట్టుబెట్టామన్నది వెల్లడించారు. దాడి దృశ్యాలకు సంబంధించిన వీడియోల్ని బహిర్గతం చేశారు. దీంతో ప్రపంచ మొత్తం ఈ ఇద్దరి మహిళా అధికారులు గురించి చర్చ మొదలైంది.

**కల్నల్ సోఫియా ఖురేషీ**

ఇండియన్ ఆర్మీలోని త్రివిధ దళాలలైన ఆర్మీలోని సిగ్నల్‌కోర్‌కి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ. అనేక సాహసోపేతమైన విజయాలతో సైనిక చరిత్రలో తన స్థానాన్ని సుస్థిర పరుచున్నారు. ఆర్మీ కల్నల్ హోదాలో ఆపరేషన్ సిందూర్‌కు ముందుండి నాయకత్వం వహించారు.

**ఫోర్స్ 18కు నాయకత్వం**

2016 మార్చిలో అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ భారత్ ఆతిథ్యమిచ్చిన ఫోర్స్ 18 అనే బహుళజాతీయ సైనిక విన్యాసంలో భారత సైన్యం తరపున ఒక దళానికి నాయకత్వం వహించిన తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసం మార్చి 2 నుండి 8 వరకు పుణేలో జరిగింది. ఇందులో ఆసియన్ దేశాలతో పాటు జపాన్, చైనా, రష్యా, యుఎస్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి 18 దేశాలు పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో పాల్గొన్న దళాల్లో, లెఫ్టినెంట్ కర్నల్ ఖురేషీ మాత్రమే మహిళా కమాండర్‌గా ఉండడం ఆమె నాయకత్వ నైపుణ్యానికి నిదర్శనం.

**పీస్ కీపింగ్ ఆపరేషన్స్‌లోనూ**

ఆమె నేతృత్వంలోని 40–సభ్యుల భారత దళం శాంతి భద్రతలను కాపాడేందుకు, సంఘర్షణ లేదా సంఘర్షణానంతర ప్రాంతాలకు సైనిక సిబ్బందిని మోహరించి ఉద్రిక్తత పరిస్థితులను తగ్గించే విభాగమే ఈ పీస్ కీపింగ్ ఆపరేషన్స్ ఈ పీకేవో ఆపరేషన్స్‌లో కీలక పాత్ర పోషించారు. హ్యూమానిటేరియన్ మైన్ యాక్షన్ వంటి కీలక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంది. దేశవ్యాప్తంగా అనుభవజ్ఞులైన పీస్ కీపింగ్ శిక్షణాదారులలోంచి ఆమెను ఎంపిక చేశారు.

**యుఎన్ శాంతి పరిరక్షణలో విశిష్ట అనుభవం**

2006లో, యుఎన్ శాంతి పరిరక్షణ మిషన్ (కాంగో) లో మిలిటరీ అబ్జర్వర్‌గా పనిచేశారు. 2010 నుంచి ఆమె పీకేవోలో కొనసాగుతూ వచ్చారు. అందులో ఆమె విశేష సేవలు అందిస్తున్నారు.

సైనిక సేవ ఆమెకు వారసత్వంగా ఆమె తాత సైన్యంలో సేవలందించగా, ఆమె భర్త కూడా మెకనైజ్డ్ ఇన్ఫెంట్రీకి చెందిన అధికారి. ఈ విధంగా ఆమె కుటుంబం సైనిక సేవలతో ముడిపడింది

**వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్**

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, భారత వైమానిక దళానికి చెందిన పైలట్. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు ఈమె నేతృత్వంలోనే జరిగాయి. వ్యోమికా సింగ్ విషయానికొస్తే.. వ్యోమిక అంటే ఆకాశపు కుమార్తె అని అర్థం. ఆ పేరులో ఆమె చిన్ననాటి కల ప్రతిబింబిస్తుంది. చిన్నప్పటి నుంచే ఆమెకు పైలట్ కావాలనే సంకల్పం ఉండేది. స్కూల్ రోజుల్లోనే ఆమె ఎన్‌సీసీలో చేరి, తరువాత ఇంజినీరింగ్ పూర్తి చేశారు. కుటుంబంలో మొదటిసారిగా సైన్యంలో చేరిన వ్యక్తిగా ఆమె పేరు గడించారు. 2019 డిసెంబర్ 18న, ఆమెకు శాశ్వత కమిషన్ లభించి, హెలికాప్టర్ పైలట్‌గా ఐఏఎఫ్‌లో ఆమె ప్రయాణం అధికారికంగా ప్రారంభమైంది.

**ఆపరేషన్ సిందూర్లో ఈ ఇద్దరే కీలకం!**

చల్లని గాలుల మధ్య నుండి మసక చీకట్ల వరకూ అన్నీ సాహసాలే

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఇప్పటివరకు 2,500కు పైగా ఫ్లయింగ్ గంటలు పూర్తి చేశారు. చేతక్, చీటాహ్ వంటి హెలికాప్టర్లను నడిపుతూ, జమ్మూ కాశ్మీర్ లోని ఎత్తయిన ప్రాంతాలు నుండి, ఈశాన్య భారతదేశంలోని గిరిజన ప్రాంతాల వరకూ సేవలందించారు. 2020లో అరుణాచల్ ప్రదేశ్‌లో, ప్రాణాపాయ పరిస్థితుల్లో సామా న్యులను రక్షించేందుకు ఆమె ఒక కీలకమైన రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. 2021లో ఆమె మౌంట్ మనిరంగ్ (21,650 అడుగుల ఎత్తు) పైకి ప్రయాణించిన త్రివిధ దళాల మహిళా ఎక్సపిడిషన్‌లో పాల్గొన్నారు.

**ఆపరేషన్ సిందూర్ తర్వాత**

పహల్గాంలో 26 మంది సాధారణ పౌరుల హత్యకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో, దేశానికి సమాచారం ఇవ్వడమే కాక, భారత సైన్యం ఇప్పుడు ఎవరిచేత ప్రాతినిధ్యం వహించబడుతోంది అన్న దానిలో స్పష్టమైన మార్పును వింగ్ కమాండర్ సింగ్ చూపించారు

## అక్కడ జరిగిందేమిటి? మీరు చేస్తున్నదేమిటి?



**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడిలో అమాయకుల్ని ప్రాణాలు పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదుల వేరివేత లక్ష్యంగా భారత్ ' ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. పాక్ లో ఉన్న తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడి చేసిన భారత్.. 90 మంది వరకూ టెర్రర్ మూకలను మట్టుబెట్టింది. అయితే భారత్ విజయవంతంగా పూర్తి చేసిన ఆపరేషన్ సిందూర్ పై చైనా మీడియా విషం కక్కింది. చైనాలోని గ్లోబల్ టైమ్స్' అనే మీడియా సంస్థ ఆపరేషన్ సిందూర్ భారత్ విమానాలను పాక్ కూల్చిందంటూ తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టింది. కొన్ని పాత ఫోటోలను జత చేసి వాటిని ప్రస్తుత ఆపరేషన్ సిందూర్ కు ఆపాదించింది. దీనిపై చైనాలోని భారత్ ఎంబాసీ కార్యాలయం తీవ్రంగా స్పందించింది. అక్కడ జరిగింది ఏమిటి.. మీరు చేస్తున్నదేమిటి అంటూ మండిపడింది ఒక విషయాన్ని వార్త రూపంలో ప్రచురించేటప్పుడు వాస్తవాలను తెలుసుకోవాలని, దానికి మూలాలను అన్వేషించి వార్తలు వేయాలని గ్లోబల్ టైమ్స్ కు చురకలంటించింది. అక్కడా ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ దాడులు చేసి విజయవంతంగా దాన్ని పూర్తి చేస్తే మీరు దాన్ని వక్రీకరించడం తగదంటూ హితవు పలికింది. కాగా, ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ బుధవారం అర్ధరాత్రి చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది పాకిస్థాన్‌కు భయం పుట్టిస్తోంది. ప్రధానంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని కూల్చివేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్'లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు చావు దెబ్బ తగిలినట్లు సమాచారం. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులు హతమయ్యారు.

## సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు



**దిల్లీ:** పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడానికి అన్ని స్థాయిల్లో ఐక్యంగా ఉండాలన్నారు. దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు.

**రేపు అఖిలపక్ష సమావేశం**

ఉగ్ర స్థావరాలపై దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్‌లో ఈ సమావేశం జరగనుంది. పహల్గాం దాడి అనంతరం ఏప్రిల్ 24న కూడా కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించింది.

## మసూద్ అజర్ ఫ్యామిలీ ఖతం



**ఢిల్లీ:** ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ బుధవారం అర్ధరాత్రి చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది పాకిస్థాన్‌కు భయం పుట్టిస్తోంది. ప్రధానంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని కూల్చివేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్'లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు చావు దెబ్బ తగిలినట్లు సమాచారం. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. బవహల్పూర్ లోని జైష్–ఎ–మహమ్మద్, మురిద్కే కేంద్రంగా ఉన్న లష్కర్–ఎ–తొయిబా క్యాంపులపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ జరిపిన దాడుల్లో దాదాపు 90 మంది ఉగ్రవాదులు హతమైనట్లుగా సమాచారం. ముఖ్యంగా బవహల్పూర్‌లోని జైష్–ఎ–మహమ్మద్ శిబిరాలు, సుభాన్ అల్లా కాంప్లెక్స్‌పై జరిపిన ఎయిర్ స్ట్రైక్‌లో ఆ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులు 10 మందితో పాటు అనుచరులు మరణించినట్లు తెలుస్తోంది. మసూద్ అజార్ అక్క, బావ, మేనల్లుడు, అతడి భార్య కూడా ఉన్నట్లు సమాచారం.

## పాక్ ప్రతిదాడి చేయెచ్చు, అప్రమత్తంగా ఉండాలి

## రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ధిల్లాన్

**న్యూఢిల్లీ:** పాక్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ లక్షిత దాడులు నేపథ్యంలో పాక్ ప్రతిదాడులు చేసే అవకాశాలను కొట్టివేయలేమని ఇండియన్ ఆర్మీ మాజీ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ ధిల్లాన్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. పహల్గాం దాడికి ప్రతిగానే సైన్యం "ఆపరేషన్ సింధూర్" నిర్వహించిందని, అయితే మనం అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం తప్పనిసరిగా ఉందని చెప్పారు. "హహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. కానీ, మనం చాలా అప్రమత్తంగా ఉండాలి. పాక్ ప్రతిదాడికి ప్రయత్నించొచ్చు. అయితే వారి దాడి భారత పౌరులకు ప్రమాదకరం కాకపోవచ్చు, అయితే వాళ్లు (పాక్) మాత్రం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని ధిల్లాన్ విశ్లేషించారు. పహల్గాం దాడికి బాధ్యులైన వారిపై మాత్రమే సైన్యం దాడులు జరిగాయని, పౌర, సైనిక స్థావరాలపై దాడులు చేయలేదని చెప్పారు. కేవలం టెర్రరిస్టు శిబిరాలను ధ్వంసం చేయడంపైనే సైన్యం దృష్టిపెట్టిందన్నారు.

**గతానికి ఇప్పటికీ తేడా ఉంది..**

గత సైనిక ఆపరేషన్లతో పోల్చుకుంటే ఈసారి సైనికి ఆపరేషన్ భిన్నమైనదని, ఈసారి సైన్యం నిర్దేశించిన దాడుల లక్ష్యాలు మరింత విస్తారంగా, లోతుగా ఉన్నాయని అన్నారు. త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో అత్యంత సమర్ధవంతంగా, ప్రభావవంతంగా దాడులు నిర్వహించాయని ప్రశంసించారు.

## దామోదర రాజనర్సింహకు

# పరిస్థితి అర్థమైందా?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామోదర రాజనర్సింహ, పార్టీలో జరుగుతున్న అంతర్గత సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యత లోపం, నాయకుల మధ్య విభేదాలు, బహిరంగ వివాదాలు పార్టీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, ఆయన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి. దామోదర రాజనర్సింహ ఆందోళనకు ప్రధాన కారణం, నారాయణఖేడ్‌లో ఇటీవల జరిగిన సంఘటన. కాంగ్రెస్ నాయకులు బహిరంగ వేదికపై ఘర్షణకు దిగడం, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలోనూ వివాదాలు చోటు చేసుకోవడం ఆయనను తీవ్రంగా కలవరపెట్టింది. ఈ ఘటన పార్టీలో నాయకుల మధ్య సమన్వయ లోపాన్ని స్పష్టంగా తెలియజేసిందని ఆయన పేర్కొన్నారు. 'పార్టీ నాయకులు బహిరంగంగా కొట్టుకోవడం ఏమిటి? ఇలాంటి చర్యలు పార్టీని ఎలా కాపాడతాయి?' అని ఆయన ప్రశ్నించారు. నారాయణఖేడ్ ఘటనతో పాటు, సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులపై వస్తున్న విమర్శలు కూడా దామోదర ఆవేదనకు కారణమని తెలుస్తోంది. కొందరు నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ నాయకత్వంపై తమ అసంతృప్తిని వెల్లడిస్తున్నారు. ఇటువంటి చర్యలు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తాయని, శత్రు పక్షాలకు ఆయుధం అందిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలం దాని స్వేచ్ఛాయుత వాతావరణమని, అదే



సమయంలో అది బలహీనతగా కూడా మారుతుందని దామోదర రాజనర్సింహ సూచించారు. 'పార్టీలో అభిప్రాయ బేదాలు సహజం. ఒక నాయకుడికి మరో నాయకుడితో విభేదాలు ఉండవచ్చు. కానీ, బహిరంగంగా వివాదాలు సృష్టించడం పార్టీకి నష్టం కలిగిస్తుంది,' అని ఆయన అన్నారు. పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు బలమైన నాయకత్వం అవసరమని, నాయకులంతా ఒకే అజెండాతో ముందుకు సాగాలని ఆయన సూచించారుదివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డిని ఉదాహరణగా చూపుతూ, దామోదర రాజనర్సింహ నాయకులకు ఐక్యత పాఠం చెప్పారు. 'వైఎస్సార్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినా, పార్టీని ఒక తాటిపై నడిపించి, అధికారంలోకి తెచ్చారు. ఆయన స్ఫూర్తిని నీతి నాయకులు అనుసరించాలి,' అని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఈ రోజు అధికారంలో ఉండటం వెనుక ఎందరో నాయకులు, కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని, ఆ శ్రమను గౌరవించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు, వర్గాలు సహజమేనని, అయితే అవి పార్టీ నాశనానికి దారితీయకూడదని దామోదర హెచ్చరించారు. 'పార్టీలో ఎంతో మంది కీలక నాయకులు ఉన్నారు. రాజకీయ విభేదాలు తప్పవు. కానీ, అందరూ ఐక్యంగా ఉంటూ, పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడంపై దృష్టి పెట్టాలి,' అని ఆయన సూచించారు. సంగారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ జిల్లా నాయకుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు, ఇక్కడ ఆయన కార్యకర్తలను ఉద్దేశించి, వారి కృషే నాయకుల విజయానికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చినప్పటికీ, అంతర్గత సవాళ్లు ఆ పార్టీని వెంటాడుతున్నాయి. నాయకుల మధ్య వర్గాలు, అసంతృప్తులు, సమన్వయ లోపం వంటి సమస్యలు పార్టీ బలాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇటీవల సంగారెడ్డి డీసీసీ సమావేశంలో ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత లేకపోవడంపై నాయకులు ఘర్షణకు దిగిన ఘటన కూడా ఈ సమస్యలను మరింత స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, దామోదర రాజనర్సింహ వ్యాఖ్యలు పార్టీ నాయకులకు ఒక హెచ్చరికగా, ఐక్యతకు పిలుపుగా నిలుస్తాయి.

# ఏం మాయ చేశావో రేవంత్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జాయింట్ యాక్షన్ కమిటీ మే 7, 2025 నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసింది. రవాణా శాఖ మంత్రితో జరిగిన చర్చలు సఫలమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, డిమాండ్లు నెరవేరకపోతే భవిష్యత్తులో మళ్లీ సమ్మెకు దిగుతామని జేఏసీ హెచ్చరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మెను నివారించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన వ్యూహంలో బహిరంగ విజ్ఞప్తులు, ఆర్థిక సంక్షోభం గురించి స్పష్టత, చర్చలకు తలుపులు తెరవడం ఉన్నాయి రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో ఉందని, సమ్మె వల్ల సంస్థకు, రాష్ట్రానికి నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీని "మీ సంస్థ"గా అభివర్ణిస్తూ, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని చెప్పారు. ఆర్థిక సంక్షోభం వివరణ: రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉందని, నెలకు రూ.18,500 కోట్ల ఆదాయంలో రూ.6,500 కోట్లు అప్పుల చెల్లింపుకు, రూ.6,500 కోట్లు జీతాలు, పెన్షన్లకు ఖర్చవుతున్నాయని వివరించారు. రాష్ట్రానికి కనీసం రూ.22,500 కోట్లు అవసరమని, ప్రస్తుతం రూ.12,000 కోట్ల లోటు ఉందని తెలిపారు. ఈ పరిస్థితిలో సమ్మె సరైన నిర్ణయం కాదని వాదించారు.: సమస్యలను చర్చించడానికి రవాణా మంత్రితో సంప్రదించాలని, ప్రభుత్వం లాభాలను కార్మికుల చేతుల్లో పెడతామని, వాటిని ఎలా ఉపయోగించాలో సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సానుకూల వైఖరి కార్మికులలో విశ్వాసం కలిగించింది. రేవంత్ రెడ్డి ఈ విధంగా భావోద్వేగ, ఆర్థిక, మరియు రాజకీయ కోణాలను సమర్థవంతంగా ఉపయోగించి సమ్మెను తాత్కాలికంగా నివారించారు. సమ్మె వాయిదా వెనుక చర్చలు, ఒత్తిళ్లు, మరియు వ్యూహాత్మక నిర్ణయాలు ఉన్నాయి. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జరిగిన చర్చలు నిర్ణయాత్మకంగా ఉన్నాయి. ఈ చర్చలకు ముందు, ఏంఅ సమ్మెకు పూర్తిగా సిద్ధమై, హైదరాబాద్‌లో కవాతు నిర్వహించి, తమ ఐక్యతను చాటింది. అయితే, ప్రభుత్వం చివరి నిమిషంలో చర్చలకు ఆహ్వానించడం, హామీలు ఇవ్వడం వల్ల ఏంఅ సమ్మెను వాయిదా వేసింది. సమ్మె ఒత్తిడి మధ్య, ప్రభుత్వం ఆర్టీసీతో సహా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులుతో కమిటీ ఏర్పాటు చేసింది.

పరిష్కారానికి హామీలు..

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ ఏంఅ నేతలు జరిపిన చర్చలు



జరిపారు. ఇందులో సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ప్రభుత్వం ఇచ్చిన కీలక హామీలు ఇవీ.

ఆంక్షల ఎత్తివేత: ఆర్టీసీ యూనియన్లపై ఉన్న ఆంక్షలను తొలగిస్తామని హామీ.

ఖాళీల భర్తీ: ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని హామీ.

ఉద్యోగ భద్రత: ఉద్యోగ భద్రతకు సంబంధించి సర్కులర్ జారీ చేస్తామని హామీ.

విద్యుత్ బస్సుల సమీకరణ: కేంద్రం నుంచి రాయితీపై విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేస్తామని హామీ.

కారుణ్య నియామకాలు: కారుణ్య నియామకాలను రెగ్యులర్ ప్రాతిపదికన చేపడతామని హామీ.

ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విషయంలో సానుకూలంగా స్పందించారు. ఈ హామీలపై నమ్మకంతో ఏంఅ తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేసింది. అయితే, ఈ హామీలు అమలులో స్పష్టత లేకపోతే, మళ్లీ సమ్మెకు దిగుతామని ఏంఅ చైర్మన్ వెంకన్న స్పష్టం చేశారు. గత నెలలో, ఆర్టీసీ ఏంఅ తమ 21 డిమాండ్లు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, జీతాల సవరణ, బకాయిల చెల్లింపు వంటివి నెరవేర్చకపోవడంతో మే 6, 2025 అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మరియు లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో సమ్మె నిర్ణయం తీసుకున్నారు. అయితే, ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని, మే 6న చర్చలకు ఆహ్వానించడం వల్ల సమ్మె తాత్కాలికంగా నిలిచిపోయింది. ఆర్టీసీ సమ్మెతోపాటు, తెలంగాణలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సీనియర్ ఐఏఎస్ అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, మరియు కృష్ణ భాస్కర్ ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, వారి సమస్యలపై నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ చర్య ఆర్టీసీతో సహా ఇతర రంగాల ఉద్యోగుల సమస్యలను దీర్ఘకాలంలో పరిష్కరించే దిశగా ఒక అడుగుగా చూడవచ్చు. సమ్మె వాయిదాతో లక్షలాది మంది ప్రయాణికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ బస్సులపై ఆధారపడే విద్యార్థులు, ఉద్యోగులు, మరియు చిన్న వ్యాపారులకు ఈ నిర్ణయం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అయితే, ఏంఅ సమ్మెను పూర్తిగా రద్దు చేయకుండా తాత్కాలికంగా వాయిదా వేయడం, డిమాండ్ల అమలుపై ఒత్తిడిని కొనసాగించే వ్యూహంగా కనిపిస్తోంది.

# అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబు

**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ రెడీ అయింది. ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రస్తుతం సందడిగా మారింది, వివిధ దేశాల నుంచి అందాల పోటీదారులు ఇక్కడ దిగుతున్నారు. విదేశీ ప్రతినిధులకు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. విమానాశ్రయంలో ప్రత్యేక లాంజ్‌లు, సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేక చిహ్నాలతో కూడిన స్వాగత తోరణాలు ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి.. అటు.. మిస్ వరల్డ్ పోటీలపై అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధం కాక రేపుతోంది. ఈ క్రమంలో.. మంత్రి జూపల్లి కృష్ణారావు విపక్షాల విమర్శలపై స్పందించారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించేందుకే మిస్ వరల్డ్ పోటీలు.. అంటూ.. అందాల పోటీలపై విపక్షాల కామెంట్స్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల సంగతి ఎలా ఉన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి మాత్రం షురూ అయింది. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఇప్పటికే సుమారు 90 మంది పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారు. వారిలో మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండుజ్ పెడ్రోసో, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే జాన్సన్‌వాన్ రెన్స్‌బర్గ్ వంటి వారు ఉన్నారు. పర్యాటక శాఖ అధికారులు వీరికి విమానాశ్రయంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అనంతరం వారిని బస ఏర్పాటు చేసిన హోటళ్లకు తరలించారు. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో పాకిస్తాన్ కూడా ప్రాతినిధ్యం వహిస్తోంది. మిస్ పాకిస్తాన్ కూడా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నట్లు సమాచారం. , అంతర్జాతీయ స్థాయిలో నగరం ప్రతిష్టను పెంచే ఈవెంట్‌కు అంతా సిద్ధమైంది. ఈ నెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానుండగా.. 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలేతో ముగియనున్నాయి. అదే రోజు విజేతను ప్రకటిస్తారు. జూన్ 2న జరిగే తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో మిస్ వరల్డ్‌గా నిలిచిన సుందరీమణి పాల్గొంటారు. ఈ పోటీలకు 116 దేశాలకు చెందిన పోటీదారులు హాజరుకానున్నారు. దాంతో.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ హైటెక్స్ వరకూ బ్యానర్లు, కటౌట్లు కళకళలాడిపోతున్నాయి. మిస్ వరల్డ్ పోటీలో పాల్గొనేందుకు ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. మిస్ ఇండియా నందిని గుప్తా, మిస్ మెక్సికో సెర్వాన్‌టెస్, మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాండుజ్, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే సహా దాదాపు 90 మందికిపైగా పోటీదారులు హైదరాబాద్‌లో అడుగు పెట్టారు.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు..

-మొదటిపేజీ తరువాయి

కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి**

మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## 54 ఏళ్ల తర్వాత సిటీలో మాక్ డ్రిల్

పాకిస్థాన్ తో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంచడానికి హైదరాబాద్ నగరంలో మాక్ డ్రిల్ నిర్వహించామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చెప్పారు. 54 సంవత్సరాల తర్వాత జరిగిన మాక్ డ్రిల్ ఇదని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్ లో.. తమ తమ లోపాలను సమీక్షించుకుని అప్రమత్తత మెరుగు పర్చేలా చేశామని తెలిపారు. యుద్ధానికి సంబంధించి లేదా ఇతర ఏ విషయాలకు సంబంధించైనా తప్పుడు వార్తలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు.

ఇవాళ మధ్యాహ్నం హైదరాబాద్ నగరంలో మాక్ డ్రిల్ నిర్వహించన అనంతరం సీపీ సీవీ అనంద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఇందులో ఆయన ఏం చెప్పారంటే.. "నాలుగు గంటలకు కమాండ్ కంట్రోల్స్ సెంటర్ నుండి అలెర్ట్ ఇచ్చాం. రెండు నిమిషాల పాటు పోలీస్, ఫైర్ వాహనాలు, ఇండస్ట్రియల్ సైరన్లు మోగాయి. నాలుగు ప్రాంతాల్లో మిస్సైల్ అటాక్ జరిగినట్లు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి సందేశం ఇచ్చాం. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్నారు. నాలుగు ప్రాంతాల్లో పోలీసులు, మెడికల్, ఫైర్ డిజాస్టర్ రెవిన్యూ ఇతర విభాగాల అధికారులు అందుబాటులో ఉన్నారు. మిస్సైల్ అటాక్ జరిగిన ప్రాంతాలకు తరలి వెళ్లడం.. మంటలు అంటుకుంటే ఆర్పడం వంటి అంశాలను డ్రిల్ లో చూపించాం. అంబులెన్స్ లు రావడానికి వెళ్లడానికి ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చాం. ఈ మాక్ డ్రిల్ లో లా అండ్ ఆర్డర్ పోలీసులు క్రౌడ్ కంట్రోల్ చేశారు. మాక్ డ్రిల్ లో భాగంగా గాయపడిన క్షతగాత్రులకు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు." అని ఆనంద్ వెల్లడించారు. ఇలా ఉండగా, అటు నగరంతో పాటు, ఏపీలోని కీలక నగరమైన విశాఖలోనూ నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు

## ప్రజాధనం వృథా కానివ్వం

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు. కృష్ణానది పై పలు చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు అంశం కూడా ఉంది. అనంతరం సమావేశం గురించి ఉత్తమ్ వివరాలు వెల్లడించారు. 'మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీ లను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ డిజైన్.. ఆపరేషన్ లోపాలు ఉన్నాయని ఎన్ డి ఎస్ ఏ నివేదిక స్పష్టం చేసింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ పునరుద్ధరణ ఎలా చేయాలని మార్గాలు అన్వేషిస్తున్నాం. డిపిఆర్ లో చూపెట్టిన స్థలం వేరు, ఒక ప్రాంతంలో కడతామని మరో ప్రాంతంలో మేడిగడ్డ కట్టారు. మేడిగడ్డ , సుందిళ్ల బ్యారేజ్ ల విషయంలో సిడబ్ల్యుసి సంప్రదింపులతో ముందుకు వెళ్లాలని ఎన్డీఎస్ఏ సూచించింది. పాడైపోయిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించా. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టిఎంసిల నీటి కేటాయింపులు వేగంగా జరపాలని కోరా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కి 90 టీఎంసీలు నీటి కేటాయింపులు చేశారు. మొదటి ఫేస్ కింద వాటిలో తక్షణమే 45 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు కృష్ణాజలాలకు టెలిమెట్రీ పెట్టాలని కోరాం. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ కొంత ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి రిటెన్షన్ వాల్ ను నిర్మించాలని కోరాం." అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావులేదు



-మొదటిపేజీ తరువాయి

హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు.

విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# సంపాదకీయం

## విజ్ఞత కోల్పోతున్న ట్రోల్ దాడులు

కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిలో భర్తను కోల్పోయిన హిమాన్షి, తండ్రిని కోల్పోయిన ఆరతి మీనన్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యక్తిత్వ హననం జరుగుతున్నది. భర్త వినయ్ నర్వాల్ మృతదేహం ముందు కూర్చుని విలపిస్తున్న హిమాన్షి నర్వాల్ ఫోటో ప్రపంచమంతా వైరల్ అయ్యింది. ఆ ఫోటో ఒక్కటి చాలు! దేశమంతటా ఉగ్రవాద వ్యతిరేకత వెల్లువెత్తడానికి. తండ్రిని కోల్పోయిన కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను కాపాడుకున్న తీరు మానవత్వం వున్న ప్రతి ఒక్కరిని కన్నీరు కార్చేలా చేసింది. మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళిని మోకాళ్ళపై కూర్చోబెట్టి భార్య, కూతురు ఎదురుగానే తలలోకి బుల్లెట్లు దించిన తీరును వారు చెబుతుంటే మన ఎదురుగానే జరిగినంత భీతి కలిగింది. ఈ తల్లులు ఇంత శోకంలో కూడా దేశ హితం కోసం ఏది చెప్పాలో, ఏది చెప్పకూడదో విచక్షణతో మాట్లాడారు. శాంతి కావాలి, ఉగ్రవాదాన్ని అంతం చేయండి, చంపిన వారు ముస్లింలే కానీ తిరిగి వెనక్కి రావడానికి సహాయపడిన వారు కూడా ముస్లింలే, కాల్చిన వారి మతాన్ని బట్టి వ్యవహరించకండి.. అని గొప్పగా హితవు పలికారు. మన దేశ గౌరవాన్ని మరో మెట్టు ఎక్కించారు. ఇలాంటి మహోన్నతులపై ఉన్మాదం తలకెక్కిన ముష్కరులు సభ్య సమాజం సిగ్గుపడేలా, నాగరికతను సింధూ నదికి దూరంగా విసిరేసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. వారు ఉగ్రవాద బాధితులన్న సానుభూతి, మహిళలన్న విజ్ఞత కోల్పోయి నీచాతినీచంగా ట్రోల్ చేస్తున్నారు. హిమాన్షిపై చేసిన ఒక క్రూరమైన పోస్టు "ఈనీ కూడా చంపితే అప్పుడు సపోర్టు చేసేది తురకలకి", "ఇదే తన భర్తను చంపడంలో సహాయం చేసింది". ఆరతి మీనన్‌పై కూడా ఇలాంటి ఘోరమైన పోస్టులు పెడుతున్నారు. సాయుధ ఉగ్రవాదులు వారి ఆత్మీయులను బలిగొంటే, ఈ సోషల్ మీడియా ఉగ్రవాదులు వారి వ్యక్తిత్వాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని, దేశం పట్ల వారి నిబద్ధతను బలి తీసుకుంటున్నారు. ఉన్మాదం తలకెక్కిన వారి చేతిలో వున్న ఆయుధాలే కాదు, సామాజిక మాధ్యమాలు కూడా మనల్ని బలి తీసుకుంటాయి. వాటి నుండి వచ్చిన తూటాలు శరీరాన్ని ఛిద్రం చేస్తే, వీటి నుండి వచ్చే పోస్టులు మనసును ధ్వంసం చేస్తాయి. వాడు మతాన్ని అడిగి మరీ కాల్చేస్తే, వీడు మానవత్వాన్ని మొలకెత్తకుండా కాల్చేయజూస్తున్నాడు. బయటకు వేర్వేరుగా కనిపించే ఈ ఉగ్రవాదులు నిజంగా వేరు కాదు. వారి లక్ష్యం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, మత ఘర్షణలు పెట్టడం, ప్రజల ఐక్యతను చీల్చడం. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ పెహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని దేశం యావత్తు నిరసించింది, బాధితులను తమ కుటుంబ సభ్యులుగా భావించి విలపించింది. మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశమంతటా ఒకే కంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండించింది. గతంలో ఎన్నడూ లేనంతగా కాశ్మీర్ ప్రజలు కూడా ఈ అమానుష కాండను తీవ్రంగా వ్యతిరేకించారు. అందరికంటే ముందుగా అక్కడ బంద్ పాటించారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలను అక్కున చేర్చుకున్నారు, మనో ధైర్యాన్ని ఇచ్చారు, తక్షణ సపర్యలు చేశారు. గాయపడిన వారిని కిలో మీటర్ల కొద్దీ మోసుకు వచ్చారు. చనిపోయినవారికి మార్చురీ వద్ద ఏర్పాట్లు చేసి శోక హృదయాలతో సాగనంపారు. బాధితులకు ఆశ్రయం ఇచ్చారు. కలిగిన దాంట్లోనే భోజనాలు పెట్టారు. ఉచితంగా ఆటో, ట్యాక్సీల్లో రైల్వేస్టేషన్, విమానాశ్రయాలకు చేర్చారు. ఇలాంటి కొన్ని సంఘటనలు సోషల్ మీడియా ద్వారా బయట ప్రపంచానికి తెలిశాయి. బయటకు రాని, రికార్డు కాని అనేక రూపాల్లో స్థానికులు మతం, కులం, ప్రాంతం బట్టి కాకుండా సాటి మనుషులుగా, తమ అతిథులుగా అనుకుని స్పందించారు. మానవత్వంతో, భారతీయులమనే భావనతో చేశారు. వారికి తెలుసు ఉగ్రవాదానికి భిన్నంగా ప్రవర్తించినా, విమర్శించినా జరిగే పరిణామాలు ఏమిటో వారికి అనుభవంలో చాలా తెలుసు, అయినా ఎందుకు స్పందించారు. మేము వారు వేరువేరు, మతం చాటున ఒకే తీరుగా చూడద్దొండి అంటూ పర్యాటకులను వేడుకున్నారు. మనమంతా భారతీయులం అని గొంతెత్తి చాటారు. ఆయుధాలు కలిగిన ఉన్మాదులతో తలపడితే ఏం జరుగుతుందో తెలిసి కూడా సయ్యద్ ఆదిల్ షా ను ఆత్మార్పణకు సిద్ధపడేలా చేసింది ఒకవైపు కాల్పులు జరుగుతుంటే గాయపడిన పిల్లవాడిని 11 కి.మీటర్లకు పైగా వీపున మోసుకుంటూ హుస్సేన్‌ను ఆ కొండల్లో నడిచేలా చేసింది నిజమైన మానవత్వం, అదే నిజమైన భారతీయత. కళ్ళ ముందు తమ వారిని కోల్పోయి దుఃఖంలో వున్నవారికి ఈ దృశ్యాలు ఎక్కడో జీవితం పట్ల, దేశం పట్ల ప్రేమను, నమ్మకాన్ని నిలిపాయి. అందుకే ఇళ్ళకు తిరిగివచ్చిన బాధితుల్లో ఏ ఒక్కరూ కూడా స్థానిక ముస్లింలను ఒక్క మాట అనకపోగా వారిని అనేక విధాలుగా మెచ్చుకున్నారు. ఇదే దేశంలోని సామాజిక మాధ్యమాల ముష్కరులకు కోపం తెప్పించింది. ఈ దాడులను ఆధారంగా చేసుకుని హిందూ, ముస్లిం మత ఘర్షణలు పెట్టాలనుకునే వారు విచక్షణ కోల్పోయేలా చేసింది. భర్తలను, తండ్రులను, అన్నలను కోల్పోయిన బాధితులంతా ఉగ్రవాదుల దుర్మార్గాలతో పాటు దేశీయ ముస్లింల మీద ఏదో రూపంలో విరుచుకుపడాలని భావించిన ఉన్మాదుల ఆగ్రహానికి కారణమైంది. హిమాన్షి ఏం మాట్లాడింది! "నా భర్త ఎక్కడున్నా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని%ఞ%దేశం మొత్తం అతని కోసం ప్రార్థించాలని%ఞ%నేను కోరుకుంటున్నాను. ముస్లింలు లేదా కాశ్మీరీలను ప్రజలు వ్యతిరేకించాలని మేం కోరుకోవడంలేదు. మాకు శాంతి కావాలి, శాంతి మాత్రమే కావాలి. అయితే మాకు న్యాయం కావాలి". ఈ వాఖ్యలు చేసిన ఆమెలో ఎంతటి స్థిరచిత్తం వుందో, ఎంతటి విజ్ఞత వుందో మెదడు వున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసింది. తమ ఆయష్షు కూడా పోసుకుని నూరేళ్ళు బతకమని ఎన్ని హృదయాలు దీవించాయో! ఈ ఆణిముత్యాలు కొందరికి రుచించలేదు. ద్వేషంతో ఊగిపోయే కషాయ నెటిజన్లు ఆమెపై విరుచకు పడ్డారు. హిమాన్షి జెఎన్‌యు లో చదివిందని, తన భర్త మరణాన్ని సామాజిక, రాజకీయ నిచ్చెన ఎక్కడానికి ఒక అవకాశంగా చేసుకొని ఇలాంటి శాంతి సందేశాలు ఇస్తుందని, కాశ్మీరు హనీమూన్ 'ఆమె ఏర్పాటు చేసిందని' ప్రభుత్వం ఇచ్చే పరిహారం, పెన్షన్ ఆమెకు ఇవ్వకూడదని, ఆమెకు ముస్లిం స్నేహితులు వున్నారని, 'ఆమె జాతి వ్యతిరేకి', 'వారి%ఞ%సానుభూతిపరురాలు' అంటూ తమ చేతికి, నోటికి అడ్డూ అదుపు లేకుండా పోస్టులు పెడుతున్నారు. ఈ దుర్మార్గంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పందించారు. ఇలాంటి పోస్టులు వెంటనే ఆపండి, మహిళకు తన అభిప్రాయాలు, ఆలోచనలు చెప్పే హక్కును కాలరాస్తారా? అంటూ ప్రశ్నించారు. ఏదైనా అంగీకారం లేదా భిన్నాభిప్రాయాన్ని ఎల్లపుడూ మర్యాదగా, రాజ్యాంగ హద్దులకు లోబడి స్పందించాలని చెప్పారు. కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను వెంటబెట్టుకుని తండ్రితో కలిసి కాశ్మీరుకు వెళ్లింది. తన తండ్రిని కాల్చవద్దని ఉగ్రవాదులను ఎంతగా వేడుకున్నా కనికరించకుండా అతి సమీపం నుండి ఆయనను కాల్చేశారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయిన ఆరతి మీనన్‌కు ఇద్దరు స్థానిక యువకులు అండగా నిలిచి ఆమె పిల్లలను చేరదీసి, ఆమె తండ్రి శవానికి పరీక్షలు పూర్తి చేయించి, ప్రయాణ ఏర్పాట్లు చేసి పంపారు. కేరళకు తిరిగివచ్చిన ఆరతి స్పందిస్తూ "ఈ ప్రయాణం నాకు ప్రయమైన తండ్రిని దూరం చేసింది. కానీ ఇద్దరు సోదరులను ఇచ్చింది. ఒకరు డ్రైవర్ ముసాఫిర్, మరొకరు సమీర్. వారు ప్రతి విషయంలో నాకు తోడుగా నిలిచారు. తెల్లవారుజామున మూడు గంటల వరకు నా దగ్గరే వుండి నన్ను ఒక సోదరిగా చూసుకున్నారు" అని చెప్పింది. మతం- ఉగ్రవాదం- మానవత్వం వేర్వేరు అని తన అనుభవం నుండి చెప్పడాన్ని భారత్ మాతా కీ జై అనే వారు సహించలేకపోయారు. "ఆమె లాంటి పిల్లలు పుట్టడం కంటే లేకుండా వుండటమే మంచిది", "ఆమె మాటలు అసహ్యకరం" అంటూ అత్యంత నీచంగా దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టారు. ఇలాంటి పోస్టులు పెడుతున్నవారి ఫేస్‌బుక్ ప్రొఫైల్ ఫోటోల్లో శ్రీరాముడు, ఆంజనేయస్వామి బొమ్మలు, కాషాయ జెండా, అఖండ భారత ఫోటోలు వుంటున్నాయి. ఇంత నీచంగా ట్రోల్ చేసే ధైర్యం వీరికి అక్కడి నుండే అందుతుంది. శీలం, జ్ఞానం, గర్భ సాంస్కారం, హిందూ సంస్కృతి, 'నారీ శక్తి వందన్ చట్టం', బేటీ బచావో' అంటూ చెప్పే మాటలకు వీరి చేతలకు నకశిఖ పర్యంతమంత తేడా వుంది. కాశ్మీర్ దారుణంపై దేశమంతా ఉగ్రవాదం, దానికి ఆధారంగా వున్న పొరుగు దేశంపై ఆగ్రహావేశాలతో వుంటే, ఉగ్ర బాధితులనే బాధించగల వారిని మనుషులు అనగలమా? బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారి విడుదల ఉత్సవాలు, ఉత్తరప్రదేశ్ ఉన్నావోలో దళిత మహిళపై హత్యాచారానికి పాల్పడిన నేరగాళ్ళ ఊరేగింపు, కాశ్మీర్ కథువాలో ఎనిమిదేళ్ళ బాలికను గుడిలో అత్యాచారం చేసి చంపేసిన నిందితులు తల ఎత్తుకుని దేశ పాలకుల పక్కన నిలచిన ఫోటోలు, మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన వీడియోలు దేశమంతా ప్రచారం చేయగలిగే నీచ మనస్తత్వం ఎవరికి వుంటుంది?

# ముందడుగు వేయని 'స్టార్టప్'



భారతదేశంలో అధిక శాతం మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలి అని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిది అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగం లో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం ఉండదు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థలలో భారతదేశం అగ్రగామిగా ఉండేది. ప్రతి సంవత్సరం వేలాది కొత్త ఆలోచనలతో, వెంచర్లు, ప్రణాళికలు ఉద్భవిస్తున్నాయి. స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ చొరవతో ప్రోత్సహించబడిన సహాయక వాతావరణం ఉన్నప్పటికీ, అద్భుతమైన సంఖ్యలో స్టార్టప్‌లు ఒకటి రెండు సంవత్సరాలకు మించి మనుగడ సాగించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. దాదాపు 80% - 90% భారతీయ స్టార్టప్‌లు మొదటి ఐదు సంవత్సరాలలోపు మూసివేయబడుతున్నాయని. 8 శాతం మాత్రమే దశాబ్దం దాటి మనుగడ సాగిస్తున్నాయి అని పరిశ్రమ డేటా వెల్లడిస్తుంది. ఈ వైఫల్యాల మూల కారణాలపై ఇటీవల లోతైన పరిశోధన క్లిష్టమైన సర్వే, నిజ నిర్ధారణ కమిటీలు, నిర్లక్ష్యం చేయబడిన ప్రాథమికాలను వెల్లడిస్తుంది. ఉత్పత్తి మార్కెట్ ఫిట్ లేకపోవడం, అనేక స్టార్టప్‌లు తమ సమర్పణలను నిజమైన మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమవుతాయి. వినూత్న ఆలోచనలు తరచుగా తమ సమయానికి చాలా ముందుండటం లేదా లక్ష్య జనాభాకు అసంబద్ధంగా ఉండటం ద్వారా మార్క్‌ను కోల్పోతాయి. పేలవమైన ఆర్థిక ప్రణాళిక, అసమర్థమైన నగదు ప్రవాహ నిర్వహణ, ప్రారంభ దశ ఆదాయ అంచనాలలో అతిగా చూపించడం, ఆశావాదం స్థిరమైన కార్యకలాపాలకు దారితీస్తాయి. అసమర్థ నాయకత్వం, కోర్ టీంలో సఖ్యత లేకపోవడం, ఆలోచనల్లో సారూప్యత లేకపోవడం, బృంద సంఘర్షణలు, వ్యవస్థాపకులు తరచుగా నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. స్టార్టప్ ప్రధాన భాగాన్ని బలహీనపరుస్తున్నారు. తగినంత నిధులు లేకపోవడం లేదా తప్పుదారి పట్టించడం, స్టార్టప్‌లు తగినంత మూలధనాన్ని సేకరించడం లేదా నిధులను దుర్వినియోగం చేయడం వలన అకాల స్కేలింగ్ లేదా కార్యాచరణ విచ్ఛిన్నం సంభవిస్తాయి. బలహీనమైన మార్కెటింగ్, కస్టమర్ సముపార్జన వ్యూహా లు, బలమైన బ్రాండింగ్, లక్షిత ప్రచారం లేకుండా అనేక స్టార్టప్‌లు పోటీ మార్కెట్లలో పట్టు సాధించడంలో విఫలమవుతాయి. నియంత్రణ, సమ్మతి సవాళ్లు, నిపుణుల మార్గదర్శకత్వం లేకుండా భారతదేశం సంక్లిష్టమైన చట్టపరమైన దృశ్యాన్ని నావిగేట్ చేయడం తరచుగా వైఫల్యాలకు దారితీస్తుంది.

సాంకేతికత ఉత్పత్తి, అభివృద్ధి సమస్యలు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, పేలవమైన స్కేఎబిలిటీ తరచుగా ఉత్పత్తి విశ్వసనీయతను అలాగే వినియోగదారు సంతృప్తిని దెబ్బతీస్తాయి. సరికాని స్కేలింగ్ వ్యూహాలు, స్థిరమైన కార్యాచరణ పునాది లేకుండా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా స్కేలింగ్ చేయడం వల్ల అవకాశాలు లేదా ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. కస్టమర్ ఫీడ్ బ్యాక్‌ను నిర్లక్ష్యం చేయడం, వినియోగదారు ఇన్‌పుట్‌ను విస్మరించడం, ఫీడ్ బ్యాక్ ఆధారంగా పునరావృతం చేయడంలో విఫలమవడం నిష్క్రమణ, గందరగోళానికి దారితీస్తుంది. తీవ్రమైన మార్కెట్ పోటీ, తమను తాము వేరు చేసుకోలేని స్టార్టప్‌లు బాగా నిధులు సమకూర్చుకున్న లేదా మరింత వినూత్నమైన పోటీదారులకు నష్టపోతాయి. పేలవమైన నియామకం, బృంద నిర్మాణం, బలహీనమైన టీం డైనమిక్స్, అస్పష్టమైన పాత్రలు తక్కువ ధైర్యం, అసమర్థతకు దారితీస్తాయి. మార్కెట్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేయడం, సమగ్ర పరిశోధన లేకుండా అతిగా సంతృప్త లేదా తక్కువ డిమాండ్ ఉన్న మార్కెట్లలోకి ప్రవేశించడం వల్ల పనితీరు తగ్గడం వలన నిష్క్రమణ జరుగుతుంది. భారతదేశం ఫ్లిప్‌కార్ట్, జొమాటో, పెటిఎం వంటి యునికార్న్‌ల విజయగాథలు ఉన్నప్పటికీ అధిక వైఫల్య రేటు వాస్తవిక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అమలు, నిరంతర మార్కెట్ తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులకు సందేశం స్పష్టంగా ఉంది. ఆవిష్కరణ మార్కెట్ వాస్తవాలపై ఆధారపడి ఉండాలి. బలమైన నాయకత్వం ద్వారా మద్దతు ఇవ్వాలి. అలాగే దృఢమైన ఆర్థిక కార్యాచరణ వ్యూహాలపై నిర్మించబడాలి. స్వభావ రీత్యా భారతీయులు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడనివారు, స్వార్థపరులు, దురాశపరులు. ఇలాంటి లక్షణాలు కొత్త వెంచర్‌కు అసురక్షిత వాతావరణాన్ని సృష్టిస్తాయి. వాస్తవానికి బ్యాంకులు, ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి నిధులు పొందడం ఒక సమస్య.

ప్రభుత్వ మద్దతు కేవలం ప్రచారం తప్ప ఆచరణలో శూన్యం. కొత్త ఆలోచనలు ప్రోత్సహించడానికి ఎటువంటి వ్యవస్థ లేదు. భారతీయ ప్రజలు కొత్త ఉత్పత్తులను అంగీకరించరు. స్టార్టప్‌ల వైపు నుండి, ఇందులో పాల్గొన్న వ్యక్తులు వారు అందించే దానికంటే డబ్బుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. పని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండదు. పని సంస్కృతి చెత్తగా ఉంటుంది, కంపెనీ పట్ల విధేయత లేదు. వ్యవస్థాపకుడు ఉద్యోగుల పట్ల, ఉద్యోగులు యజమాని పట్ల విధేయత చూపరు. క్లుప్తంగా చెప్పాలంటే, భారతదేశానికి మెదడు లేదు, శక్తి లేదు, పర్యావరణం లేదు లేదా కొత్త ఆలోచనలను పెంపొందించడానికి వాటిని లాభదాయక వ్యాపారాలుగా మార్చడానికి డబ్బు లేదు.

# అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకోవద్దు!



మండు వేసవికాలం. రంగురంగుల మామిడి పండ్లతో మార్కెట్లు కళకళలాడు తుంటాయి. "పళ్లల్లో రారాజు" అని ముద్దుగా పిలుచుకునే ఈపండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈమధ్యకాలంలో "అంతా మాయాబజార్" అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి "పైపూతలు" పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ఆగమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు మంచివా? లేదంటే కృత్రిమంగా పండించినవా? వాటిని ఎలా గుర్తించాలన్న విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేదు. దీంతో అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బంగనపల్లి, నీలం, రసం, తోతాపురి, బేనిషన్ వంటి రకాలకు మంచి పేరుంది. కానీ, నాసిరకం పండ్లను గుర్తించక అనారోగ్యం బారినపడుతున్నారు. మామిడి కాయలను "నిమిషాల్లో నిప్పులు కక్కేలా" పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బైడ్, దీనినే కాల్షియం కార్బైడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగిం చడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగిం చవచ్చు. ఈ సాచెట్‌లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి. కార్బైడ్, ఇథిఫోన్ వంటివాటితో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్లనే అవుతుంది. కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపు కుంపట్లు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమ స్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం ఉంటుంది. ఇంకా చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. ఇది కాలేయం, మూత్రపిం డాలపై ప్రభావం చూపుతుంది. దీన్ని గుర్తించేదెలా? అన్న సందేహం ఎవరికైనా వస్తుంది. సహజంగా పండిన పండ్లు ఒకే రంగులా ఉండదు, అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినట్టు ఒకే రంగులో మెరిసిపోతుం టాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు, లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృతిమపండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి. రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు. ఒకవేళ మీరు పొర పాటున ఇలాంటి పండ్లను కొంటే, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరి తలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పనిచేస్తా యి. కానీ పూర్తిగా తొలగించలేమన్నది గుర్తుంచు కోవాలి. అధికారులు కూడా కృత్రిమపండ్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లలో విరివిగా నాణ్యత పరీక్షలు చేయాలి. ప్రజలకు కూడా సరైన అవగాహన కల్పించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి.

# మానవీయ స్వచ్ఛంద సేవలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ

నోబెల్ శాంతి బహుమతి-1901 గ్రహీత హెన్రీ డ్యునాంట్ 1864లో నిర్వహించిన జెనీవా సమావేశంలో తీర్మానించిన ప్రకారం అంతర్జాతీయ మానవీయ దాతృత్వ స్వచ్ఛంధ సంస్థగా రెడ్ క్రాస్ ప్రారంభం కావడం, 192 నేషనల్ సొసైటీస్గా విస్తరించి 17 మిలియన్ల స్వచ్ఛంధ కార్యకర్తలతో నేడు ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంధ సంస్థగా నేటికీ అప్రతిహతంగా తన మానవీయ సేవలకు ప్రపంచ నలుమూల విస్తరించి కొనసాగుతున్నది. "మానవత్వంతో శాంతి వైపు (విత్ హుమానిటీ, టువర్డ్స్ పీస్)" అనే నినాదంతో ఒక తటస్థ, నిష్పాక్షిక మానవీయ సంస్థగా రెడ్ క్రాస్ నేడు ప్రపంచవ్యాప్తంగా తన సేవాహస్తాలను విస్తరించి ముందుకు సాగుతోంది. ప్రపంచ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రిసెంట్ దినోత్సవం-2025 ఇతివృత్తంగా "మానవీయతను పోషిస్తూనే: విశ్వాసం, సహాయం, స్వస్థత (కీపింగ్ హుమానిటీ ఎలైవ్ : హోప్, హెల్ప్, హీల్)" అను అంశాన్ని తీసుకోని అవగాహన కార్యక్రమాలను రూపొదించారు. రెడ్ క్రాస్ స్వచ్ఛంధ సేవకులు ప్రతికూలమైన ప్రమాదకరమైన మారుమూల ప్రాంతాల్లో సహితం ధైర్యంగా తమ అత్యవసర సేవలైన ఆహారాన్ని అందించి ఆకలి చావులు ఆపడం, ప్రకృతి వైపరీత్యాల సమయం అవసర సేవలు అందించడం, వైద్య ఆరోగ్య సేవలను అందుబాటులోకి తేవడం, యుద్ధ బాధితులను ఆదుకొని సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆపన్నహస్తం అందించడం, అంటువ్యాధులు ప్రభలినపుడు రక్షణ గొడుగుగా నిలవడం లాంటి అసంఖ్యాక అత్యవసర సేవలను కొనసాగిస్తున్నారు.

# రామంతాపూర్ లో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు





**ఉప్పల్,మే 07 (సూర్యరేఖ)** రామంతాపూర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలతో పంచామృతంతో అమ్మవారికి అభిషేకం జరిగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, సామూహిక కుంకుమార్చన నామస్మరణ మంత్ర పుష్పం,తీర్థ ప్రసాదం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రామంతపూర్ 9వ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త,కల్మకల లింగం దేవాలయ కమిటీ మెంబర్స్,మేడ్చల్ జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్షులు సంబు పాండయ్య గుప్త రామంతపూర్ కన్యకా పరమేశ్వరి టెంపుల్ అధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్ గుప్తా,కొత్తపెల్లి రమేష్ గుప్తా,గట్టు ప్రకాష్ గుప్తా,ఊరే నాగేష్ గుప్తా,విశ్వనాధుల మంజునాథ్ గుప్తా,పోలా వెంకటేష్ గుప్తా,జిల్లా హరిబాబు గుప్తా, తిరుపతి గుప్తా,భువనగిరి రవి గుప్త,పల్లెర్ల బిక్షపతి గుప్తా,లు తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం





## మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,మే07(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎండి అఫ్జల్ రూ.60 వేలు బీరయ్య రూ.52 వేలు, అఖిల రూ.32 వేలు,వర్ష రూ.60 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,ఎండి రఫీక్, పోలేపాక అంజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు తావిడబోయిన గిరిబాబు,తుమ్మల దేవిరెడ్డి, పాసలలుకాస్,నవీన్ యాదవ్,గోవింద్ కుమార్, జావిద్ మధుబాబు ఉదయ్ కుమార్ జెమిని వెంకట్ రెడ్డి,సాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు






## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఆర్యవైశ్య సంఘం బట్టలను పంపిణీ..

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్,మే 07(సూర్యరేఖ)** ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాలను చేయడంలోను ఐకమత్యంగా ఉండటం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఆర్యవైశ్య సంఘం బట్టలను పంపిణీ చేసింది. ఎమ్మెల్యే బండారీ లక్ష్మారెడ్డి కార్మికులకు బట్టలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటున్న ఆర్యవైశ్యులు సేవాతత్పరులన్నారు. అంతకు ముందు పూజారులుచే మంత్రోచ్చారణల నడుమ గణపతి పూజ మహిళలు వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ, అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ,జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్,కోశాధికారి ఏగిన భాస్కర్,జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్,ముఖ్య సలహాదారులు సకినాల రమేష్ బాలకృష్ణ,బచ్చు మోహన్,గంప చంద్ర శేఖర్ సంగమేశ్,శ్రవణ్ కుమార్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తునికాకు,ఇప్పపువ్వు సేకరణ నిషేధం..




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 07(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో తునికాకు,ఇప్పపువ్వు సేకరణ నిషేధమని ఇందన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు.టైగర్ జోన్ నిబంధనల ప్రకారం అడవిలో ఇప్ప పువ్వు తునికాకు సేకరణ నిషేధం, ఎవరు కూడా అడవికి వెళ్లి ఇప్పపువ్వు సేకరించకూడదుని తెలిపారు.వాటిని ఇతర ప్రాంతాలకు రవాణా చేయకూడదని,నిబంధనాలకు విరుద్ధంగా ఎవరైనా అడవికి వెళ్లి తునితాగు సేకరించిన ఇప్పపువ్వు,వాటిని ఇతర ప్రాంతాలు రవాణా చేసిన అటవీ చట్టం 1967,వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వారికి నాన్ బేలేబుల్ శిక్షతోపాటు భారీ జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు.అనుమతి లేకుండా ఎవరు కూడా అడివిలోకి వెళ్ళకూడదని వెళ్లినచో అడవి జంతువులు భయపడి గ్రామాల్లోకి ప్రవేశిస్తే వాటిని వేటగాళ్లు చంపే అవకాశం ఉంటుంది.రాత్రిపూట మీరు అడవికి వెళ్ళినప్పుడు క్రూర మృగాలు దాడి చేసే అవకాశం ఉంటుంది.కాబట్టి అనుమతి లేకుండా ఎవరు కూడా అడవిలోకి ప్రవేశించకూడదని అక్రమాలకు పాల్పడకూడదని తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ పేరిట తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు సక్సెస్..

గున్నాల రంగారెడ్డి



**మెహిదీపట్నం,మే07(సూర్యరేఖ)** జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం బుధవారం తెల్లవారుజామున 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్దాన్,పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేసిందని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ లో ఏర్పటు చేసిన సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న అత్యంత కీలకమైన ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఉగ్ర స్థావరాలు ధ్వంసంకై ఈ చర్యలు చేపట్టిందన్నారు.పాకిస్థాన్లోకి ఎంటర్ కాకుండానే తొమ్మిది చోట్ల మిస్పైల్స్ తో ప్రతీకార భారత్ దాడులు బహవల్పూర్ నుంచి కోట్లి వరకు జరిగాయని అన్నారు.పహల్గామ్ దాడికి ప్రతీకారంగా త్రివిధ దళాలు సమన్వయంతో చేపట్టిన భారీ సైనిక చర్యగా ఈ ఆపరేషన్ అన్నారు.అంతర్జాతీయ దేశాలకు భారత్ దౌత్యపరమైన వివరణ ఇచ్చిందన్నారు.ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో 26మంది సాధారణ పౌరులు మర ణించారని,ఈ దాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు ఆరోపణలున్నాయని,ఈ నేపథ్యంలో లష్కరే తోయిబా,జైషే మహ్మద్,హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలు వినియోగిస్తున్న రవాణా,కార్యకలాపాలు,శిక్షణకు సంబంధించిన కీలక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులకు దిగిందని రంగారెడ్డి అన్నారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులతో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సమీక్ష..



**ఉప్పల్,మే 07 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్లోని అభివృద్ధి పనులపై మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్, డిఈ, ఏఈ,అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ...బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న స్ట్రాం వాటర్ లైన్ పనులకు బండరాళ్లు అడ్డం రావడంతో పనులకు జాప్యం జరుగుతుందని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి పనులను త్వరితగతిన జరిగేలా చూడాలని ఈఈ హరిలాల్ ని కోరారు.చిలుకానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ ఇరిగేషన్ నాలా వరకు రూ.6 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ,తొందరగా పనులు ప్రారంభించాలని కోరారు. బ్యాంక్ కాలనీ ఆటోస్టాండ్ నుంచి శ్రీనగర్ కాలనీ,ఇరిగేషన్ నాల వరకు డివిజన్లోని రూ. 3 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయిన పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తిరిగి వాటిని రీ టెండర్ చేయాలని కోరారు.డి.ఈ,ఏ.ఈ. అధికారులు డివిజన్లో జరుగుతున్న పనుల నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాలని,డివిజన్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.వినీల్ గౌడ్ ఏ.ఈ.రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులపాలిట సింహస్వప్నం బద్దం బాల్ రెడ్డి



గోల్కొండ జిల్లా బిజెవైఎం నగర కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్



**మెహిదీపట్నం,మే07 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధి ప్రాంతములో ఆకుల గోవర్ధన్ ఆద్వర్యంలో కార్వాన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,గోల్కొండ సింహం భీరుధాకితుడు దివంగత బద్దం బాల్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు,కార్యకర్తలు బద్దం బాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ లో ఏర్పటు చేసిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా బిజెవైఎం నగర కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్ మాట్లాడుతూ. దివంగత బద్దం బాల్ రెడ్డి భాగ్యనగర కాషాయకిరణ మని భాగ్యనగర ప్రజల ఆత్మీయులని మతోన్మాదులపాలిట సింహస్వప్నం మని,మా అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన తన చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలకు సేవ చేసారని తెలిపారు.ప్రజల కోసం మీరు చేసిన సేవలు మరువలేనివి,మీరు లేని లోటు ప్రతి బిజెపి కార్యకర్తకు కనిపిస్తుందన్నారు. ఆయన వారసత్వం చిరస్థాయిగా ఉండేలా చూసుకుంటామని అన్నారు.మళ్లీ మా కోసం మా నాయకుడి వై తిరిగి జన్మించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని, గోల్కొండ సింహం మళ్లీ సింహంగా మళ్లీ జన్మించమని జొన్నకుంటి మధుసూధన్ ప్రార్థించారు.ఈ కార్యక్రమములో బాల ప్రసాద్ ద్విజ్వర్ సింగ్,వినేష్ సింగ్ శ్రీకాంత్,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన ఉత్సవాలు





ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే07(సూర్యరేఖ)** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం సందర్భంగా హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి పూల మాలలు వేసి ఆరాధన లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణచారి సమ్మని మురళీ చారి శ్యామ్ సుందర్ రావు,సిద్దుచారి నాగేశ్వర రావు శంకర్, నాయకులు మునుగంటి రాంప్రదీప్ మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్,హరినాథ్ రెడ్డి,భూపాల్ గౌడ్,పూస రమేష్ వాసుచారి భీష్మచారి,పవన్ చారి,విష్ణు చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఆర్మీ జవాన్ల పేరు మీద ప్రత్యేక పూజలు..

ఉప్పల్ డివిజన్ బీజేపీ నేతలు



**ఉప్పల్,మే 07(సూర్యరేఖ)**వాసవి మాత జయంతి సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలకు ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా భారత ఆర్మీ జవాన్లు వారి పేరు మీద అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు ఫణీంద్ర,వైశ్య సంఘం అధ్యక్షులు బిక్కు మల్ల సుధాకర్,లు మాట్లాడుతూ... బుధవారం జరిగిన సింధూరం ఆపరేషన్ విజయవంతమైనందుకు,భారత ఆర్మీ జవాన్లు వారి ఆయురారోగ్యాలు కాపాడాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి,తీగ విఠల్ రావు ముదిరాజ్,అడేపు రమేష్,నామ అనిత,పద్మ, దువ్వాళ రమేష్,కిరణ్ కుమార్ గుప్తా,రాకేష్ గుప్తా, బిక్కుమల్ల సంతోష్ గుప్తా,బిక్కుమల్ల రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి ..జిల్లా వైద్యాధికారునికి వినతిపత్రం

కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,మే 07 (సూర్యరేఖ)** డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సి.ఉమాగౌరీని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...బస్తీ ప్రజలకు ఆరోగ్యకరమైన సేవల కొరకు అన్ని వసతులతో కూడిన భవనం సిద్ధంగా ఉన్నదని జిల్లా వైద్యాధికారునికి తెలియజేసినట్లు తెలిపారు.ఎక్కువ శాతం మధ్య,పేద తరగతి ప్రజల నివసించే ఈ ప్రాంతంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.బస్తీ దవాఖానాలో అన్ని వసతులతో ఏర్పాటు చేయాలని కోరగానే జిల్లా వైద్యాధికారిని సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు వెంకటరావు,రేవు నరసింహ కురుమ,సంకూరి కుమారస్వామి,ఉలుగొండ నారాయణదాసు పడిగం నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన, కుంకుమ అర్చన,తీర్థ ప్రసాద వితరణ..



**ఉప్పల్,మే 07(సూర్యరేఖ)**ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన కుంకుమ అర్చన,తీర్థ ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,ఉప్పోజి బిక్షపతి,రాజు గోపాలచారి పల్లెర్ల గోపి,చోల్లేటి బ్రహ్మచారి, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేష్ చారి,నాగరాజు,సదానంద్ గౌడ్,నర్సింగ్ రావు,జగన్,సదానంద్ గౌడ్ రాజుప్రశాంత్ కుమార్,భవాని శంకర్,మహిళా మణులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని :** యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగ వంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.

# రెండవ రోజు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి 332వ అఖండ దీపారాధన మహోత్సవాలు

**మెహిదీపట్నం,మే 07(సూర్యరేఖ)** శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి 332వ అఖండ దీపారాధన పల్లకి సేవ మహోత్సవాలు విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు సి.నరహరిచారి అద్వర్యంలో కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని సాహుకారి కార్వాన్,హనుమాన్ స్ట్రీట్ లోని శ్రీ పంచముఖ బ్రహ్మ దేవాలయంలో రెండవ రోజు బుధవారం ఘనంగా కోనసాగాయి.వైశాఖ శు దశమి బుధవారం ఉ.9.30నిఎఎల నుండి మ12.00 గంల వరకు నిత్యపూజలు,శ్రీ స్వామివారి ఆరాధన,మహా నైవేద్యము,8.30నిల నుండి క్రాంతి భవన్ భజన మండలి,శ్రీ విశ్వాంజనేయ భక్త సమాజం,కిశోర్ భజన మండలిలచే భజన భక్తుల కోలాహలంతో కార్యక్రమం ఘనంగా జరిగాయి.భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి దివ్యాగ్రహానికి పాత్రులై ధన్యజీవులయ్యారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామని



రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భాస్కర్ సలహాదారులు ఆర్.ప్రేమచారి,కోశాధికారి ఆర్ రమేష్ చారి అనంతచారి,వినయ్ కుమార్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ లో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్





**ఉప్పల్,మే07(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ఇందిరానగర్ లో సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలసి బుధవారం రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎండి రఫీక్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రామంతాపూర్ డివిజన్లో దశాల వారీగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు. రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని క్యూరింగ్ సక్రమంగా చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదినారాయణ గౌడ్ సురేష్ చారి రవీందర్ గౌడ్, విజయ్,యాదగిరి గౌడ్ రఘు నరసింహగౌడ్, మహమ్మద్ షకిల్ అబ్దుల్ మతిన్ సూరి ఐకాన్ స్వామి మధు సుధాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

**రామాయంపేట,మే 07 (సూర్యరేఖ)** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భం గా ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ...భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని,ఈ క్రమంలో తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుంది.ఈ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుంది. ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేయబడుతుంది.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుంది.కావున రైతులు




తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటు వంటి వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని తెలిపారు.ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటు వంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుంది. ముఖ్యంగా పీఎం కిసాన్ సమ్మన్ నిధి,ఫసల్ బీమా యోజన,రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం. ముఖ్యంగా వచ్చే 20 విడత పీఎం కిసాన్ సమ్మన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి.

## నేడు వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం..

**రామాయంపేట,మే07(సూర్యరేఖ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,వ్యవస్థాపకులు "శ్రీ జీన్ హెన్రీడునెంట్ జన్మదినం,వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం" గా పిలుస్తారని,(ఆన్ సైడ్ అఫ్ ది హ్యూమానిటీ) ఆయన జన్మదిన సందర్భంగా గురువారం రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ,లు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ పక్షాన గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం ఆవరణలో ఉదయం 9:30 గంటల నుండి1.30 గంటల వరకు మల్లారెడ్డి హాస్పిటల్స్ సూరారం వారి సౌజన్యంతో మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ సదవకాశాన్ని గ్రామస్తులతోపాటు,చుట్టుపక్కల గ్రామస్తులు ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## కుమారుడి వివాహానికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డిని ఆహ్వానించిన కాంగ్రెస్ నేత బోరంపేట కృష్ణ ముదిరాజ్



**ఉప్పల్,మే 07(సూర్యరేఖ)** ఈనెల 8వ తేదీ గురువారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో జరిగే తన కుమారుడు బోరంపేట విశ్వతేజ్ వివాహానికి హాజరుకావాలని బుధవారం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డిని ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శుభలేఖ అందజేసి వివాహానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,పాల్గొన్నారు.

## పెళ్లి కూతురికి ఆర్థిక సహాయం చేసిన గొరిగే మల్లేష్ కురుమ



**ఉప్పల్,మే 07(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రముఖ పర్యాటక పుణ్యచేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వాచ్ మెన్ లక్ష్మి, రాము దంపతుల కూతురు మల్లిక వివాహం సందర్భంగా ఆమెను పెళ్లికూతురిని చేసి బట్టలు పెట్టి,మిఠాయి తినిపించారు.50 కిలోల బియ్యం ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు,వెలుగుగుట్ట దేవస్థానం ఫౌండర్స్ ట్రస్టీ గొరిగే మల్లేష్ కురుమ అందచేశారు.ఈ కార్యక్రమంలో వెలుగుగుట్ట దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ,గొరిగే నాగమణి లక్ష్మి రాము సరస్వతి శంకర్ పరశురాం సంతోష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దికాయల ఓంకార్ శతజయంతి గోడ ప్రతుల విడుదల..




**బెల్లంపల్లి,మే07(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అమరజీవి,కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభం సభ పోస్టర్స్ ని ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రారంభించారు.ప్రజా సేవకుడు,ఎమ్మెల్యే అయిన ఎటువంటి ఆడంబరాలు లేకుండా ప్రజల కోసమే జీవితం అంకితం చేసిన వ్యక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ సహాయ కార్యదర్శి వెంకటేశ్,తదితరులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..



**నిజాంపేట,మే07(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన కొమ్మట రఘు (23) హైదరాబాద్ పట్టణానికి 6 నెలల క్రితం బతుకుదెరువు కోసం అని వెళ్లిన రఘు బుధవారం ఉదయం దుండిగల్ చౌరస్తా వద్ద బైక్ పై వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.రఘు మరణ వార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య తీర్చండి.!

**మే 16న చలో ఇందిరా పార్క్ మహాధర్నాకు సిద్ధమైన సింగరేణి..**

**రామగుండం,మే07(సూర్యరేఖ)** సింగరేణిలో ప్రధానమైన సమస్య మారు పేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య అనేక సంవత్సరాల నుండి మారు పేర్లు పరిష్కారం కొరకై ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన చేతులు దులుపుకుంటూ ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారు.ఈ కాలపరిమితి వలన ఇప్పటికే రెండు ప్రాణాలు పోయాయి.ఇంకెన్ని హత్యలు చేద్దామని సిద్ధమవుతుంది.ఈ సందర్భంగా లక్క శ్రవణ్ గౌడ్,వంగ సంతోష్,లు మాట్లాడుతూ...మే 16న సింగరేణి అన్ని కోల్బెల్ట్ ఏరియా మారుపేర్ల బాధితులు అందరూ ఏకమై మారుపేరుల సమస్య పరిష్కారం కొరకై సింగరేణి యాజమాన్యం ఇబ్బంది పెడుతున్నటువంటి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వినిపించే విధంగా హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.సింగరేణి 11 కోల్ బెల్ట్ ఏరియా మారుపేర్ల బాధితులు అందరు




కూడా ఇకనైనా బయటికి వచ్చి మన సమస్యను రాష్ట్రానికి వినిపించే విధంగా ఏకమై వచ్చి బలాన్ని చూపుతారని కోరారు.అలాగే సింగరేణి అన్ని కార్మిక సంఘాలు,ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాలు ప్రస్తుతం సింగరేణి కార్మికులు మాకు మద్దతు తెలిపి హైదరాబాద్ ఇంద్ర చౌక్ వద్ద చేస్తున్నటువంటి మహాధర్నను జయప్రదం చేయడానికి మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్క శ్రావణ్ గౌడ్,తిరుమల శ్రీనివాస్, వంగ సంతోష్,పార్థపల్లి హరీష్,ఈర్ల రాజయ్య,డిష్ బాబు,బొద్దుల రంజిత్,ఓం ప్రకాష్ రామిండ్ల సందీప్, గుర్రం సుధాకర్ కొమరమ్మ జిల్లాల శ్రావణ్, మోతుకూరి రవికుమార్ ఆవుల రవి,రాజకుమార్, దరుగుల సతీష,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు






**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 07(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం పలు జిల్లాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న బత్తుల పరమేష్,రేంకల నరేష్,లౌడియా హరికృష్ణ,లను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు మంచిర్యాల డిసిపి భాస్కర్,ఎసిపి ప్రకాష్,లు తెలిపారు. జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్ వాహనాలు తనిఖీచేపాడుతుండగా అనుమానాస్పదంగా కనబడిన వీరి ముగ్గురిని జన్నారం పోలీస్ స్టేషన్ లో విచారించగా జగిత్యాల్,మంచిర్యాల జిల్లాల తో పాటు స్థానిక జన్నారంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది వారి నుండి 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్నటువంటి లక్షింపేట సీఐ, జన్నారం ఎస్సై సిబ్బందిని డిసిపి అభినందించారు.

# పార్టీ కోసం కష్టపడేవారికి సముచిత స్థానం





**ప్రజలకు సేవ చేసేది కాంగ్రెస్ పార్టీ..ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్**

**చేగుంట,మే07(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్,లు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజయనేయులు గౌడ్,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ల ఆధ్వర్యంలో బుధవారం చేగుంట నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాయకులు కార్యకర్తలే పార్టీకి పునాది అన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ చేగుంట,నర్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు,వివిధ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వివిధ హెూదా ఉన్న నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న చొరబాటుదారులను తక్షణమే దేశ బహిష్కరణ చేయాలి..



**మెహిదీపట్నం,మే 07(సూర్యరేఖ)** భారత దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటూ,తెలంగాణలో కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్ బర్మా బంగ్లాదేశ్ రోహింగ్యాల లాంటి చొరబాటుదారులు చాలా కాలంగా జీవిస్తున్నారని ఇలాంటి చొరబాటుదారులపై తక్షణమే విచారణ జరిపి దేశ బహిష్కరణ చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ ఆకుల గోవర్ధన్,లంగర్ హౌస డివిజన్ అధ్యక్షులు డి.శ్రీకాంత్ రావు,ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి గోల్కొండ మండల తాహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో అన్ని రకాల సంక్షేమ పథకాలు పొందుతూ,ఆర్థిక వ్యవస్థను దిగజారుస్తు,మన దేశ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ జీవిస్తున్న ఇలాంటి చొరబాటుదారులపై తక్షణమే విచారణ జరిపి దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉదయ్,బాల ప్రసాద్,వినయ్ సింగ్, ఇంద్రసేనారెడ్డి రాజేందర్ శివయాదవ్,బాలు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో రైతుల వివరాలు నమోదు చేసుకోవాలి..

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**




**నిజాంపేట,మే07(సూర్యరేఖ)** మండలంలోని రైతులందరూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు నమోదు కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని వారి వివరాలను నమోదు చేసుకోవాలని నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి రైతుకు ఈ పథకంలో 11అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించడం జరిగిందని పథకాల అమలు కొరకు విశిష్ట నెంబర్ అనుసందనం చేసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు ఆధార్,పట్టా పాస్ బుక్,ఆధార్ లింక్,చేయబడిన మొబైల్ నెంబర్ ను తీసుకొని సమీప వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారి రమ్య,రైతులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో మాక్ డ్రిల్..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## శంషాబాద్ డీసీపీ రాజేశ్



**శంషాబాద్,మే07(సూర్యరేఖ)** భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేశ్ సూచించారు.శంషాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్,రాళ్లగూడ,పాత శంషాబాద్ తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం మాక్ డ్రిల్ నిర్వహించారు.పోలీస్,రెవెన్యూ,మున్సిపల్,ఫైర్, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీసీపీ రాజేశ్ మాట్లాడుతూ...యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఏవైనా దాడులు జరిగే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్లపై వాహనాల మీద వెళ్లే సమయంలో దాడులు జరిగితే తప్పించుకోవడానికి సమీపంలోని భవనాల్లోకి వెళ్లి తలదాచుకోవాలని అన్నారు.ఒకవేళ ఇంట్లో ఉన్న సమయంలో గ్యాస్ సిలిండర్ బంద్ చేసి పెట్టాలన్నారు.ఇలాగే పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు..

**సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం..**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి,మే07(సూర్యరేఖ)** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల,పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని తెలిపారు.క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునే వారికి అవకాశాలు రావని,కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.

## త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు..

**త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులతో రివ్యూ**
**నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి,మే07(సూర్యరేఖ)** బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరాపై అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ...మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని,అనవసరంగా బోర్లు వేయవద్దని,అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరులపై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు.వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రీడ్ పూర్ణ చందర్ రావు,ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ లా కాలేజీలో అవగాహన ఒప్పందం కార్యక్రమం..




**పెద్దపల్లి,మే07(సూర్యరేఖ)** హైదరాబాద్ బాగ్లింగంపల్లిలోని డా.బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజీలో కంపాస్ లా అసోసియేట్స్, తరుణి ఫౌండేషన్,లతో అవగాహన ఒప్పందం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కంపాస్ లా అసోసియేట్స్ వ్యవస్థాపకురాలు ప్రియ అయ్యంగార్,తరుణి ఫౌండేషన్ వ్యవస్థాపక, కార్యనిర్వాహక డైరెక్టర్ డా.మమత రఘువీర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్యాట్రన్‌లుగా,డా.జి.సరోజా (కరస్పాండెంట్)పాల్గొన్నారు.ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు న్యాయ విద్య,సామాజిక న్యాయం పరంగా మేలు కలిగించేలా కొత్త అవకాశాలను తీసుకురానుంది.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు..



**చేగుంట,మే07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చన,అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు..



**శివంపేట,మే 07(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని సికింద్లాపూర్ లోని లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం 5 నెలల హుండీ లెక్కింపు బుధవారం లెక్కించారు.హుండీ లెక్కింపులో రూ.4,14,833 లక్షలు వచ్చాయి.హుండీ లెక్కింపులో ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్,మెదక్ జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకులు వి. రంగారావు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శశిధర్ జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి హైద్రాబాద్ కి చెందిన శివ కేశవ సేవ సమితి,సత్తయ్య, వెంకటేశ్,నర్సింలు,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రక్కన మహిళా మృతదేహం..




**చేగుంట మే 7 (సూర్య రేఖ)** మెదక్ జిల్లా,చేగుంటలో 44 వ జాతీయ రహదారి ప్రక్కన గుర్తు తెలియని మహిళ మృతదేహం కలకలం రేపింది.జాతీయ రహదారి పక్కన నిర్మానుష్య ప్రాంతంలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున్న చేగుంట పోలీసులు విచారణ చేపట్టారు. మహిళా ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్టు తెలుస్తుంది.మృతురాలు ఎవరు అనేది తెలియాల్సి ఉన్నది.

## దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతికి శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వాన పత్రిక..



**శివంపేట,మే07(సూర్యరేఖ)** శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి వారిని దర్శించి శివంపేట్ మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ గురుపీఠం ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన జరిగే శ్రీదత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.శ్రీ దత్తగిరి ఆశ్రమంలో శిక్షణ పొందిన పొందుతున్న 70 మంది వేద విద్యార్థులతో కలిసి వస్తామని విజయవంతంగా జరుపుదామని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రీగురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి,కార్యవర్గ సభ్యులు లికిత,రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## 'హెల్మెట్ భారం కాదు-భద్రత'..

**ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ..**
**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మకన్ సింగ్**



**గోదావరిఖని,మే07(సూర్యరేఖ)** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు-భద్రత అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మకన్ సింగ్ అన్నారు.ట్రాఫిక్ పోలీస్ రామగుండం ఆధ్వర్యంలో బుధవారం హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సుమారు 200 పైగా హెల్మెట్లను ఉచితంగా ఇవ్వడం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మకన్ సింగ్ అధ్యక్షతన అడ్మిన్ డిసిపి సి.రాజు,ఎసిపి లాండర్ రమేష్,ట్రాఫిక్ ఏసిపి జాన్ నరసింహ,ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్,ప్రైవేట్ పాఠశాల అధ్యక్షుడు అమరేందర్ రావు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. టూ వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,హెల్మెట్ ధరించకుంటే యాక్సిడెంట్ జరిగినప్పుడు ప్రాణాలు పోతాయని సూచించారు.పట్టణ ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు హరి శేఖర్, సంతోష్ కుమార్,రామరాజు,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం..



**నిజాంపేట,మే07(సూర్యరేఖ)** మండల కేంద్రంలో విశ్వకర్మ కమిటీ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత శ్రీ గోవిందా మాంబ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆరాధన అభిషేక కార్యక్రమాలు నిర్వహించి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు.ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని,స్వామివారి కల్యాణం అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నరసింహ చారి, సత్యనారాయణ,ఎల్లంచారి, రామస్వామిచారి,బాలరాజ్ చారి,బాల్ నరసయ్యచారి,బాబురావుచారి లక్ష్మీనారాయణచారి సుదర్శనంచారి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను వేధించిన నకిలీ విలేఖరి అరెస్ట్..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే07(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా లక్షిటీపేట మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన గుర్రాల శశిధర్ అనే విలేకరిని బుధవారం అరెస్ట్ చేసినట్టు లక్షిటీ పేట ఎస్ఐ సురేష్ తెలిపారు.శశిధర్ ఆస్తి పంపకం విషయంలో తన తల్లిదండ్రులతో గొడవపడుతూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అతనికి విలేఖరి పదవి నుండి తొలగించినప్పటికీ విలేఖరిగా చెప్పుకుంటూ ప్రజలను బెదిరిస్తున్నారు.ఈ మేరకు శశిధర్ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై విచారించి కేసు నమోదు చేసినట్లు లక్షెట్టిపేట ఎస్సై తెలిపారు

## ఎమ్మెల్సీ కవితని కలిసిన మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు గద్దల శంకర్



**మంథని,మే07(సూర్యరేఖ)** ఎమ్మెల్సీ కవితను మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షులు ఊట్ల శ్రీను,నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గద్దల శంకర్ బుధవారం హైదరాబా దులో మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత బంధు పైన పలు అంశాలు ఆమెకు వారు వివరించారు. త్వరలోనే దళిత బంధుపై రాష్ట్రవ్యాప్తంగా సమావేశం ఏర్పరచుకొని లబ్ధిదారుల కు న్యాయం చేసేలా అండగా ఉంటా నని ఆమె హామీ ఇచ్చారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఉండాలి...

**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కటాక్షంతో ప్రజల సుభిక్షంగా ఉండాలి**
**ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు**
**వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలకు పోటెత్తిన జనం**
**కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు**




**సూర్యాపేట :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ రజిత రెడ్డి లుఅన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా కోదండరామ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతాను నురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు మంచి కోసం జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం నాగు బండి వీరయ్య భద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు జ్యోతి, వశిష్ట ,గాయత్రి ,అనూష, విదిజ్ఞ చారు హాసినిల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సిఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గరిని శ్రీధర్ రాయపూడి వెంకటనారాయణ పైడిమర్రి నారాయణరావు జిల్లా జనార్ధన్ బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# భారత సైన్యానికి వందనం..

## దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిది..

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,మే07(సూర్యరేఖ)** అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర'కు వందనమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పాకిస్థాన్ లోని తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడి నేపథ్యంలో ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాటాడుతూ..ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాకిస్థాన్ లోని తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడికి రాష్ట్రం,దేశమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరముందన్నారు.పార్టీలకు అతీతంగా దేశమంతా సైన్యం వెంట నడుస్తుందన్నారు. భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన కోరారు.ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రపంచ దేశాలు భారతదేశానికి మద్దతు పలుకుతున్నాయన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మన దేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసిందని తెలిపారు.ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పహల్గాం ఉగ్రదాడిలో మన దేశ అమాయక ప్రజలు మృతి చెందడంతో ప్రజలు కన్నీరు పెట్టిందని గుర్తు చేశారు.దేశ ఆర్మీ జవాన్లు ఉగ్రవాదుల నిర్మూలననే లక్ష్యంగా ఉగ్రవాదుల స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ దాడులను చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. మన దేశం వైపు చూడాలంటనే భయపడే విధంగా పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై దాడి చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిదన్నారు.ఆపరేషన్ సింధూర్ చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగుకావాలని ఆకాక్షించారు.

# ఓఎంసీ కేసులో సబితా రెడ్డి నిర్దోషి

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు..

## సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ శ్రేణులు



**రాజేంద్రనగర్,మే 07** ఓబుళాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని నాంపల్లిలోని సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించిందంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దాదాపు 15 ఏండ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ కేసులో మంగళవారం సీబీఐ కోర్టు తీర్పు వెలువరించారు.ఈ కేసులో సబితారెడ్డికి క్లీన్‌చిట్ ఇచ్చింది.దీంతో రాజేంద్రనగర్ సర్కిల్ శ్రేణులు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. సబితా ఇంద్రారెడ్డి ఓఎంసీ కేసులో నిర్దోషిగా తేలడంతో బుధవారం మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సబితా ఇంద్రారెడ్డి నివాసానికి చేరుకుని ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. న్యాయ వ్యవస్థపై తనకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని అప్పుడూ..ఇప్పుడు అదే మాట చెబుతున్నానని అన్నారు.ఓబుళాపురం గనుల కేసులో న్యాయస్థానం తనను నిర్దోషిగా ప్రకటించినందుకు న్యాయవ్యవస్థకు ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో నియోజకవర్గం,జిల్లా ప్రజలు తనవెంటే ఉన్నారని..వారి ప్రేమే నన్ను ఇంకా ప్రజాసేవలో నిలిచేలా చేసిందన్నారు.ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని తనకు నమ్మకం ఉండేదని.. అది నేటితో రుజువైందన్నారు.తనకు అండగా నిలిచిన ప్రజలందరికీ సబితారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వారిలో రాము యాదవ్ రాఘవేందర్ యాదవ్ కార్తీక్ ముదిరాజ్ కొంపల్లి జగదీష్ మైసిరెడ్డి, అనిల్ రామకృష్ణ ప్రవీణ్,సన్నీ సుమన్ సాయి, సంతోష్,తదితరులు ఉన్నారు.

# రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,మే 07మే07(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఉప్పర్ పల్లికి చెందిన పసుపుల సందీప్ ముదిరాజ్ ఎంపికయ్యారు.ప్రస్తుతం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ.. అధ్యక్ష పీఠం దక్కించుకున్నారు.ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా సందీప్ ముదిరాజ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ...బీజేపీ పెద్దల నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు.సమష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకై యువత కీలక భూమిక పోషించాలని,పార్టీని కిందిస్థాయి నుండి బలోపేతం చేస్తామని,జాతీయ బావాలు,దేశభక్తి కలిగిన యువత బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు.జిల్లా సీనియర్ నాయకులు,అసెంబ్లీ కన్వీనర్లు,అనుబంధ సంఘాల నాయకులు,యువ నేతలను సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.కేంద్రంలో ప్రధాని మోదీ సామరథ్యంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందేలా చూస్తానని తెలిపారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు,గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసే స్థానాల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.సాధారణ కార్యకర్తకు సైతం పదవులు వస్తాయనడానికి తనే నిదర్శనమ న్నారు.తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్, కొమరయ్య,హరికిషన్ జీ,లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్

**హైదరాబాద్ :** పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది.నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్డీఓ, మౌలాలి ఎన్ఎఫ్సీలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు ఈ కార్యక్రమం కొనసాగింది.

## మే 20 న దేశవ్యాప్త జరిగే సమ్మెను జయప్రదం చేయండి.

**కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు.**

**రామగుండం:** మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా ఈరోజు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 11ఏ గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ మీటింగ్ లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , హెచ్ ఎం ఎస్ రాష్ట్ర నాయకులు తిప్పారపు సారయ్య, టీ ఎస్ యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి సమ్మి రాజయ్య , ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జి రాములు , టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడలు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్ లో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి రాయమల్లు, జీడికే 11ఏ ఫిట్ సెక్రటరీ హెచ్ ఎం ఎస్ నాయకులు కిరణ్ కుమార్, జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) ఆర్ జి వన్ డివిజన్ కార్యదర్శి చింతల శేఖర్,నాయకులు కుమారస్వామి, టీ ఎన్ టి యు సి నాయకులు దామోదర్ రెడ్డి, ఎస్ రవీందర్, బీరయ్య,,ఫయాజ్, బేగ్.టీ ఎస్ యు ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని :** యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్ లో జరుగుతున్న వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఉండాలి...

**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కటాక్షంతో ప్రజల సుభిక్షంగా ఉండాలి**

**ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు**

**వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలకు పోటెత్తిన జనం**

**కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు**



**సూర్యాపేట :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ రజిత రెడ్డి లుఅన్నారు. బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా కోదండరామ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతాను నురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు మంచి కోసం జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం నాగు బండి వీరయ్య భద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు జ్యోతి, వశిష్ట ,గాయత్రి ,అనూష, విదిజ్ఞ చారు హాసినిల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సిఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గరిని శ్రీధర్ రాయపూడి వెంకటనారాయణ పైడిమర్రి నారాయణరావు జిల్లా జనార్ధన్ బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

# జీఎస్టీ లేకుండా దుబాయ్ రేట్లకు చీప్‌గా బంగారం ఎలా కొనాలి?

## రూ.5,048 కోట్ల లాభాలు




గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) నికర లాభాలు 3 శాతం వృద్ధితో రూ.5,048 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.4,886 కోట్ల లాభాలు నమోదు చేసింది. ప్రభుత్వ రంగంలోని బిఒబి 2024-25కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.8.35 డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకు రికార్డ్ తేదిని 2025 జూన్ 6గా తీసుకుంది. గడిచిన క్యూ4లో బ్యాంక్ వడ్డీ ఆదాయం 3.6 శాతం పెరిగి రూ.29,583.40 కోట్లుగా చోటు చేసుకుంది. మార్కెట్ కాపిటలైజేషన్ ప్రకారం.. రెండో అతిపెద్ద పిఎస్‌యు బ్యాంక్ అయినా బిఒబి క్రితం మార్చి త్రైమాసికంలో వడ్డీ వ్యయం 10 శాతం పెరిగి రూ.19,622.39 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.26 శాతానికి దిగివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికం నాటికి 2.92 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర నిరర్థక ఆస్తులు 0.68 శాతంగా ఉండగా.. గడిచిన మార్చి ముగింపు నాటికి 10 బేసిస్ పాయింట్లు తగ్గి 0.58 శాతంగా నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 10.3 శాతం పెరిగి రూ.14,72,035 కోట్లకు చేరాయి. గృహ రుణాలు 17.3 శాతం పెరిగి రూ.1,31,123 కోట్లకు చేరగా.. వాహన రుణాలు 20.3 శాతం పెరిగి రూ.46,549 కోట్లుగా నమోదయ్యాయి.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ లవర్స్‌కు బ్యాడ్ న్యూస్..




రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 ఒక రిఫైన్డ్ 440ఎఎ గా ఇంజన్‌తో వస్తుంది. ఇది శక్తివంతమైన లో-ఎండ్ టార్క్‌ను అందించగలదు. స్క్రామ్ 411తో పోలిస్తే, ఇందులో 6-స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 బైక్‌కు సంబంధించి కస్టమర్లకు ఆందోళన కలిగించే వార్త వచ్చింది. కంపెనీ ఈ మోడల్ బుకింగ్, విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసింది. నిజానికి చాలా మంది యూజర్లు బైక్ కొంత సమయం నడిచిన తర్వాత మళ్లీ స్టార్ట్ కాకుండా ఉందని ఫిర్యాదు చేశారు. స్క్రామ్ 440ని ఈ ఏడాది జనవరిలో లాంచ్ చేశారు. ఇది స్క్రామ్ 411 అప్‌డేటెడ్ వెర్షన్. ఇది హార్లే డేవిడ్‌సన్ ఞ440, ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400ఞ వంటి బైక్‌లతో నేరుగా పోటీపడుతుంది. కంపెనీ ఈ సాంకేతిక సమస్యను సరిచేయడానికి త్వరలో రీకాల్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఈ సమస్య స్క్రామ్ 440 అన్ని యూనిట్లలో కాకుండా సుమారు 2% యూనిట్లలో మాత్రమే ఉందని కంపెనీ స్పష్టం చేసింది. అయినప్పటికీ కస్టమర్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కంపెనీ తాత్కాలికంగా దీని విక్రయాలను నిలిపివేసింది. సమాచారం ప్రకారం.., ఈ ఇంజన్ వైఫల్యం మాగ్నెటోలో ఉన్న వుడ్‌రఫ్‌కీ కి సంబంధించినది. ఇది చిన్నది కానీ ముఖ్యమైన కాంపోనెంట్. ఇది ఇంజన్ రొటేషన్ మెకానిజంలో సహాయపడుతుంది. ఈ కీ సరిగ్గా పనిచేయకపోతే ఇంజన్ క్రాంక్ చేసిన తర్వాత కూడా స్టార్ట్ కాదు. ఈ సమస్య ముఖ్యంగా బైక్‌ను కొంత సమయం ఆపి మళ్లీ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఎక్కువగా కనిపించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ సంభావ్య రీకాల్ ప్రక్రియపై కూడా ఆలోచిస్తోంది. అలాగే, ప్రభావిత యూనిట్ల కస్టమర్లను వ్యక్తిగతంగా సంప్రదిస్తూ వారిని సర్వీస్ సెంటర్‌కు పిలిచి ఉచిత రిపేర్ ఆఫర్ అందిస్తోంది. బైక్ సైడ్ కవర్, మాగ్నెటో కవర్‌ను తెరిచి వుడ్‌రఫ్ కీని మార్చే ప్రక్రియకు సుమారు 1-2 గంటల సమయం పట్టవచ్చు. కంపెనీ అవసరమైన స్పేర్ పార్ట్‌లను ఇప్పటికే డీలర్‌షిప్‌లకు పంపింది. తద్వారా రిపేర్ పనిలో ఆలస్యం జరగదు.



హైదరాబాద్‌లో 22 క్యారెట్ బంగారం తులం ధర ఇటీవల కొండెక్కిన సంగతి తెలిసిందే. రూ. లక్షకు చేరువై తిరిగి పెరుగుతూ తగ్గుతూ ఊగిసలాడుతోంది. ఆభరణాల కొనుగోలు సమయంలో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ, తరుగు ఛార్జీలు కలిసి మొత్తం ఖర్చును మరింత పెంచుతాయి. భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి కాదు, సంస్కృతి, సంప్రదాయాలతో లోతుగా ముడిపడిన భాగం. ముఖ్యంగా మహిళలు పండుగలు, వివాహాలు, శుభ సందర్భాలలో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి ధరించడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ సాంప్రదాయం బంగారం డిమాండ్‌ను ఎప్పటికీ ఉన్నత స్థాయిలో ఉంచుతుంది. అయితే, భారత్‌లో బంగారం ధరలు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. దుబాయ్‌లో బంగారం కొనుగోలు చేయడం భారతీయులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది, ఎందుకంటే అక్కడ బంగారం స్వచ్ఛత ఉన్నతంగా ఉండడమే కాకుండా ధరలు రీజనబుల్ గా తక్కువగా ఉంటాయి. అదనంగా, దుబాయ్‌లో బంగారం కొనుగోలుపై పన్నులు లేకపోవడం, దిగుమతి సుంకాలు అవసరం లేకపోవడం, పోటీతత్వం వల్ల అందించే ఆఫర్లు దీనిని మరింత లాభదాయకంగా చేస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తారు, కొందరు చట్టవిరుద్ధ మార్గాలను కూడా ఎంచుకుంటారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) నిబంధనల ప్రకారం, దుబాయ్‌లో 6 నెలలకు పైగా నివసించిన వ్యక్తులు కస్టమ్స్ డ్యూటీ చెల్లించి 1 కిలో వరకు బంగారాన్ని తమ బ్యాగేజీలో తీసుకురావచ్చు. ఈ పరిమితిని దాటితే, బంగారం సుంకం చెల్లించినదిగా (డ్యూటబుల్ గోల్డ్) నిరూపించి, రెడ్ ఛానెల్ ద్వారా కస్టమ్స్ విధానాలను పాటించాలి. ప్రస్తుతం భారత్‌లో బంగారం దిగుమతి సుంకం 6% గా ఉంది, దీనిని కొందరు తప్పించుకునేందుకు స్మగ్లింగ్‌కు ప్రయత్నిస్తారు, ఇటీవల కన్నడ నటి రన్యా రావు 14 కిలోల బంగారంతో బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సంఘటన దీనికి ఉదాహరణ. కస్టమ్స్ సుంకం చెల్లించకుండా కూడా కొంత పరిమాణంలో బంగారం తీసుకురావచ్చు, అయితే దీనికి నిర్దిష్ట పరిమితులు ఉన్నాయి. పురుషులు రూ. 50,000 విలువ కలిగిన 20 గ్రాముల వరకు బంగారాన్ని (బార్లు లేదా నాణేల రూపంలో) తీసుకురావచ్చు. మహిళలు రూ. 1 లక్ష విలువ కలిగిన 40 గ్రాముల వరకు బంగారాన్ని (ఆభరణాలు, బార్లు లేదా నాణేల రూపంలో) వ్యక్తిగత వినియోగం కోసం తీసుకురావచ్చు. 15 ఏళ్ల లోపు పిల్లలు కూడా 40 గ్రాముల వరకు బంగారాన్ని (నగలు లేదా బహుమతుల రూపంలో) సుంకం లేకుండా తీసుకురావచ్చు. అయితే, కస్టమ్స్ అధికారులు బంగారం కొనుగోలు వివరాలు, రసీదులు, పిల్లల విషయంలో తల్లిదండ్రుల గుర్తింపు వంటి డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. దుబాయ్ నుంచి బంగారం తెచ్చేటప్పుడు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించడం ముఖ్యం. హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని కొనుగోలు చేయడం, కొనుగోలు రసీదులను సురక్షితంగా ఉంచడం అవసరం. స్మగ్లింగ్ వంటి అక్రమ మార్గాలు చట్టపరమైన ఇబ్బందులు, జరిమానాలు లేదా జైలు శిక్షకు దారితీయవచ్చు. బంగారం కొనుగోలు సమయంలో దుబాయ్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్లు, సీజనల్ డిస్కౌంట్లను వినియోగించుకోవడం ద్వారా ఖర్చును మరింత తగ్గించుకోవచ్చు. ఈ నిబంధనలను గమనిస్తూ, సరైన ప్రణాళికతో దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకోవడం ఆర్థికంగా, సాంస్కృతికంగా లాభదాయకంగా ఉంటుంది.

## ఎలక్ట్రిక్ కారు కొనాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్లు..



మన దేశంలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. నెమ్మదిగా పర్యావరణ హిత వాహనాలు తమ ముద్ర వేస్తున్నాయి. అనేక రకాల మోడళ్లు మన దేశంలో అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ పెట్రోల్ డీజిల్ వాహనాల ధరలు పెరుగుతుండటం, వాటి మెయింటెనెన్స్ అధికమవడంతో పాటు పెట్రోల్ రేట్లు కూడా భారీ పెరగడంతో అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారు. చాలా మంది ఈ కార్లపై అనేక రకాల సందేహాలు వ్యక్తపరుస్తున్నప్పటికీ వాటి సేల్స్ మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం అవి మెయింటెనెన్స్ ఫ్రీ కావడంతో పాటు పూర్తి పర్యావరణ హితం కావడమే. అయితే వీటి ధరలు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే రూ. 10లక్షల లోపు కూడా మంచి బ్రాండ్ ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో టాటా మోటార్స్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో అత్యంత చవకైన ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్ ఈవీ. ఇది రూ. 7 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. దీనిలో బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ఎంపికతో వస్తుంది. ఇది మరింత సరసమైనదిగా చేస్తుంది. ఎంజీ కామెట్ ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఇది నగర ట్రాఫిక్ లో ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. అంతేకాక రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎక్కువ ఇబ్బంది లేకుండా పార్క్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఈవీ హైవే డ్రైవింగ్‌కు తగినది కానప్పటికీ, నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి బెస్ట్ ఎంపికగా ఉంటుంది. క్యాబిన్ లోపల ఉన్న అనేక రకాల అప్ గ్రేడెడ్ ఫీచర్లు ఉంటాయి. ఇవి ఈ కారును మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. ఈ కారు భారతదేశంలో రెండవ అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. అలాగే ఇది దేశంలోనే అత్యంత సరసమైన టాటా ఎలక్ట్రిక్ కారు కూడా. ఇది రూ. 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. టాటా టియాగో ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌తో వస్తుంది. ఇది నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి ఉద్దేశించిన సరసమైన, డబ్బుకు విలువైన ఈవీ కోసం చూస్తున్న వినియోగదారులకు ఆచరణాత్మక ఎలక్ట్రిక్ కారుగా ఉండటానికి వీలు కల్పిస్తుంది. టియాగో ఈవీ ఒకే చార్జ్‌పై 315 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలగుతుంది.

# దేశ ప్రజలే భారతమాతకు రక్షణ కవచం.. భారత బలగాలపై క్రికెటర్ సచిన్ ప్రశంసలు



పహల్గాం ఉగ్రదాడి కి ప్రతీకారంగా భారత్ బలగాలు బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సింధూర్ నిర్వహించాయి. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ లోని మొత్తం 9 ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు దాడులు చేసి పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. బలగాలు విజయవంతగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌పై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు సచిన్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఐకమత్యంలో భయం ఉండదని, బలానికి ఎల్లలు లేవని, దేశ ప్రజలే భారత మాతకు రక్షణ కవచమని సచిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి తావు లేదని, మనమంతా ఒక జట్టని అన్నారు. కాగా సచిన్ టెండూల్కర్ సందర్భం వచ్చిన ప్రతిసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 2008 నవంబర్ 26న జరిగిన ఉగ్రదాడిపై కూడా సచిన్ స్పందించారు. అప్పుడు ఆయన ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఇచ్చారు. 'నా అభిప్రాయంలో ఇది దేశంపై జరిగిన దాడి. ఇది ప్రతి భారతీయుడి హృదయాన్ని దెబ్బతీసింది. ఇది కేవలం ముంబై ప్రజలపై దాడి కాదు.' అని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో సచిన్ ఇంగ్లండ్‌పై సెంచరీ చేశారు. ఆ సెంచరీని ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.

## ముంబై ఇండియన్స్‌పై ఎఫెక్ట్



ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ ముంబై ఇండియన్స్‌పై పడింది. తమ తదుపరి మ్యాచ్ కోసం ముంబై ఇండియన్స్ ఇవాళ (మే 7) సాయంత్రం ముంబై నుంచి చండీఘడ్ మీదుగా ధర్మశాలకు ప్రయాణించాల్సి ఉంది. అయితే ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాల నేపథ్యంలో ముంబై ఇండియన్స్ ధర్మశాల ప్రయాణం వాయిదా పడింది. భారత ప్రభుత్వం సూచనల మేరకు చండీఘడ్ సహా దేశంలో పలు విమానాశ్రయాలు మూసివేశారు. చాలా విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇందులో ముంబై ఇండియన్స్ ప్రయాణించాల్సిన విమాన సర్వీస్ కూడా ఉంది. బీసీసీఐ నుంచి తదుపరి సూచనలు వచ్చే వరకు ముంబై ఇండియన్స్ జట్టు ముంబైలోనే ఉండనుంది. ఈ నెల 11న ముంబై ఇండియన్స్ ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కోసమే వారు ధర్మశాల ప్రయాణానికి సిద్ధమయ్యారు. ఈ లోపే విమాన సర్వీసులు రద్దయ్యాయి. మరోవైపు ధర్మశాలలో రేపు (మే 8) ఓ మ్యాచ్ జరుగనుంది. ఢిల్లీ క్యాపిటల్స్.. పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు ఇదివరకే ధర్మశాలకు చేరుకున్నాయి. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ దాడులకు తెగబడే అవకాశం ఉండటంతో భారత ప్రభుత్వం పలు విమానాశ్రయాలను మూసి వేయాలని సూచించింది. అయితే దీని ప్రభావం? ఐపీఎల్ పడే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌లు షెడ్యూల్ ప్రకారం సాగాలంటే ఆయా జట్లు ఓ వేదిక నుంచి మరో వేదికకు విమానాల ద్వారా ప్రయాణించాల్సి ఉంది. దేశంలో పలు విమానాశ్రయాలు మూసివేసిన నేపథ్యంలో జట్ల ప్రయాణానికి ఆటంకం కలుగవచ్చు. దీని ప్రభావం ఐపీఎల్ షెడ్యూల్‌పై పడే అవకాశం ఉంది. స్పందించిన బీసీసీఐ షెడ్యూల్ మార్పు అంశంపై బీసీసీఐ వర్గాలు స్పందించాయి. షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు ఉండవని స్పష్టం చేశాయి. ఈ విషయంపై బీసీసీఐ వర్గాలు ఇండియా టుడేతో మాట్లాడుతూ.. "పరిస్థితులను బీసీసీఐ నిశితంగా గమనిస్తోంది. ఇప్పటికైతే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఐపీఎల్ మ్యాచ్‌లు షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తాం" అని పేర్కొన్నాయి. ముంబై ఇండియన్స్ -గుజరాత్ టైటాన్స్ మధ్య నిన్న (మే 6) జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా కొనసాగింది. ఈ మ్యాచ్ ముగిసిన కాసేపటికే భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో గత నెల 22వ తేదీన పాక్ ఉగ్రమూకలు దాడులకు తెగబడి 26 మంది అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకున్నారు. దీనికి బదులుగా భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్‌కు బుద్ధి చెప్పింది. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి.

# స్పోర్ట్స్

## ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోనే జడేజా!



ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్ రౌండర్స్ జాబితాలో భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్ క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో బుధవారం తాజా ర్యాంకింగ్స్‌ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్‌రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్.. ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్-20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షడ్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.




## మాల్దీవుల్లో ఎంజాయ్ చేస్తూ అందాలతో అదరగొడుతున్న నికిత శర్మ



## డేటింగ్‌లో భాగ్య శ్రీ బోర్సే, రామ్

మాస్ మహరాజా రవితేజ హీరోయిన్ భాగ్య శ్రీ భోర్సే గురించి తెలుగు ప్రేక్షకులకి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది ఈ చిన్నది. మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే కి తొలి సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్నకింగ్ డమ్ , దుల్కర్ సల్మాన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కాంత వంటి చిత్రాల్లోనూ నటిస్తున్నారు. దీంతో పాటు మరో రెండు చిత్రాలు ఆమె చేతిలో ఉన్నాయి.ఒకవైపు తన గ్లామర్ తో , మరోవైపు డేటింగ్ రూమర్స్ తో భాగ్యశ్రీ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూ ఉంటుంది. గత కొద్ది రోజులుగా భాగ్య శ్రీ బోర్సే, రామ్ డేటింగ్‌లో ఉన్నారంటూ అనేక ప్రచారాలు జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. వీరిద్దరూ రాపో 22 సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ సమయంలో వీరి మధ్య ప్రేమ చిగురించిందని అనేక ప్రచారాలు జరుగుతున్నా దానిపై క్లారిటీ లేదు. తాజాగా రామ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రాపో 22 సినిమాలో భాగ్య శ్రీ ఫోటోని షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే BB! ఈ ఏడాది నీకు ప్రేమ, విజయాలు, సంతోషం దక్కుతాయని ఆశిస్తున్నా. అందుకు నువ్వు అర్హురాలివి. Love n Luck RAPO’ అని రామ్ పోస్ట్ చేశారు .




## దేశం పిలిచినప్పుడు.. భారతసైన్యం వస్తుంది

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ నటుడు మమ్ముట్టి కూడా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించాడు. నిజమైన హీరోలకు వందనం! దేశం పిలిచినప్పుడు భారతసైన్యం వస్తుందని ఆపరేషన్ సింధూర్ మరోసారి రుజువు చేసింది. ప్రాణాలను కాపాడినందుకు, ఆశను నిలిపినందుకు మీకు ధన్యవాదాలు. మీరు దేశాన్ని గర్వపడేలా చేశారు. జై హింద్! అంటూ మమ్ముట్టి రాసుకోచ్చాడు.

## మరాఠా ధీశాలి రాణి ‘అహల్యా బాయి’ జీవితంపై సినిమా



రాణి అహల్యా బాయి హెూల్కర్ జీవితంపై సినిమా నిర్మించబోతున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అధికారికంగా ప్రకటించారు. చాలాకాలంగా ఆమె జీవితాన్ని నేటి తరం యువతకు పరిచయం చేయాలని తాము అనుకుంటున్నట్లు ఆయన అన్నారు. మరాఠ ధీశాలి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు. రాణి అహల్యా బాయి 300వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టామని సీఎం అన్నారు. గతంలోనే అహ్మద్‌నగర్ జిల్లా పేరును అహల్యానగర్ గా మార్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అహల్యా బాయి మరాఠాలు పాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశానికి చెందిన రాణి అని సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. గతంలో ఆమె గురించి ఆయన ఇలా చెప్పారు. ‘ ప్రస్తుత అహ్మద్‌నగర్ జిల్లాలోని చౌంధీ అనే గ్రమంలో ఆమె జన్మించారు. మహిళా అభ్యుదయవాదిగా దేశం కోసం ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నో దేవాలయాలతో పాటు ధర్మశాలలను ఆమె నిర్మించారు. ఆమె కారణం వల్లే నేడు కాశీలో మహాశివుడి గుడి ఉంంది.’ అని ఒక వేదికపై దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. అందుకే ఆమె జీవితాన్ని సినిమాగా దేశ ప్రజలకు చూపించాలని అనుకున్నట్లు ఆయన అన్నారు. దేశంలోని అన్ని భాషల్లో అహల్యా బాయి జీవిత చరిత్ర విడుదల అవుతుందన్నారు. రీసెంట్‌గా ఛావా సినిమాతో మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ గురించి దేశం మొత్తం తెలుసుకుంది. ఇప్పుడు అదే ప్రాంతం నుంచి రాణి అహల్యా బాయి గురించి సినిమా ప్రకటన రావడంతో దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియుల్లో ఆసక్తి కలుగుతుంది. త్వరలో ప్రారంభం కానున్న ఈ మూవీ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సినిమా నిర్మించేందుకు ఏకంగా మహారాష్ట్ర ప్రభుత్వమే ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.



## ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను: హీరో శ్రీవిష్ణు

‘నేను ఇండస్ట్రీకి వచ్చి పదహారేళ్ల అవుతుంది. ఈ పదహారేళ్లలో ఎక్కడ కూడా బోర్ కొట్టించని సినిమాలే చేశానని భావిస్తున్నాను. రానున్న రొజులలో చాలా మార్పులు రాబోతున్నాయి. పెద్ద రెవల్యూషన్ రాబోతుంది. నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ రాబోతున్నారు. ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతి క్యారెక్టర్ లో ది బెస్ట్ ఇచ్చుకుంటూ వెళ్తున్నాను’ అన్నారు హీరో శ్రీవిష్ణు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం చసింగిల్ కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి కార్తిక్ రాజు దర్శకత్వం వహించారు. మే9న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో శ్రీవిష్ణు మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్ గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది.ఇప్పటివరకు విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ కూడా చాలా పాజిటివ్ గా ఉన్నాయి. ఇదంతా టీమ్ ఎఫర్ట్ అని భావిస్తున్నాను. ఈ సినిమా క్లైమాక్స్ కొత్తగా ఉంటుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్ కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్ గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. సినిమాని కంప్లీట్ గా హైదరాబాద్ లో తీసాం. హైదరాబాద్‌ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ ని ఇంత కొత్తగా ఎవరు చూపించలేదు. చాలా బెస్ట్ మూమెంట్స్ ని క్యాప్చర్ చేశాం. నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్ తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్ లోనే 50% వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్ లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది. ఈ సినిమాలో నా బాడీ లాంగ్వేజ్ కొత్తగా ఉంటుంది. ఇందులో లవ్‌స్టోరీ ఉంటుంది. దానికి తగ్గట్లుగానే నా బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. గత చిత్రాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఆడియన్స్ చూస్తారు. సినిమా ఒక హైపర్ ఎనర్జీతో వచ్చింది. దానికి తగ్గట్టు విశాల్ చంద్రశేఖర్ ఎనర్జిటిక్ సాంగ్స్ ఇచ్చారు. ఆర్ఆర్ చాలా బాగా చేశారు. చాలా కొత్తగా ఉంటుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,